పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 119 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 31-7-2026 పేజీలు 12 వేల 5/-

# ఇంజనీరింగ్ విద్య క్రిమినల్ వేస్ట్!

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**కనీసం ఉద్యోగాలకు దరఖాస్తు కూడా రాయలేకపోతున్నారు**
**విద్యార్థులదే తప్పుకాదు.. సరైన చదువు చెప్పలేకపోయాం**
**ఇన్నాళ్లుగా తగిన నైపుణ్యాలను నేర్పించలేకపోయాం**
**అందుకే నైపుణ్యాల పెంపును బాధ్యతగా తీసుకున్నా**
**ప్రక్షాళన కోసమే విద్యాశాఖను నా వద్దే ఉంచుకున్నా**
**కేసీఆర్‌కు సంపాదనే ముఖ్యం.. అందుకే**
**ఆర్థిక, రెవెన్యూ శాఖలు దగ్గరపెట్టుకున్నారు**
**నేను మాత్రం రోజూ తిట్లు తినే విద్యాశాఖ తీసుకున్నా**
**పాస్ చేస్తారో, ఫెయిల్ చేస్తారో మీరే నిర్ణయించుకోండి**
**2034 వరకు ముఖ్యమంత్రిగా నేనే ఉంటా**
**ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, జూలై 30: మీడియా టుడే**
"మీ ఊర్లో ఎవరైనా ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థి ఉంటే.. ఒక తెల్ల కాగితం ఇచ్చి ఉద్యోగం కోసం దరఖాస్తు పత్రం రాయమనండి.. రాయలేరు.. అలాంటివారు రాష్ట్రంలో ఏటా వేల సంఖ్యలో ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారు. వారికి ఉద్యోగాలెలా వస్తాయి? ఇంజనీరింగ్ విద్య క్రిమినల్ వేస్ట్. ఇక్కడ తప్పు కేవలం విద్యార్థిదే కాదు.. వారికి సరైన చదువు చెప్పలేకపోతున్నాం. ఇన్నాళ్లూ సరిగా నైపుణ్యాలు నేర్పించలేకపోయాం. సరిగా చెబితే ఎందుకు నేర్చుకోరు" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అందుకే ఈ అంశంపై తమ ప్రభుత్వం తీవ్రంగా దృష్టిసారించిందని చెప్పారు. రాష్ట్రంలోని 22 ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీల్లో 24వేల విద్యార్థులు ఉన్నారని, వారిలో నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపును తాను బాధ్యతగా తీసుకున్నానని, విద్యాశాఖలో ప్రక్షాళన కోసమే నా వద్ద పెట్టుకున్నానని స్పష్టం చేశారు. జర్మనీ, ఫిన్లాండ్‌లలో అత్యుత్తమ విద్యా విధానాలను అధ్యయనం చేసి వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ గురువారం ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో సమావేశమై మాట్లాడారు.

**రోజూ తిట్లు తినే శాఖ తీసుకున్నా..**
"రెండుసార్లు రాష్ట్రానికి సీఎంగా చేసిన పెద్దాయన భారీ నీటిపారుదల శాఖ, ఆర్థిక, రెవెన్యూ వంటి కీలక శాఖలన్నీ ఎవరికీ కేటాయించలేదు. అయినా ఆయన పర్యవేక్షించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలేశ్వరం అయింది. ఆయనకు సంపాదన ముఖ్యం. కానీ నేనేమో రోజూ తిట్లుతినే విద్యాశాఖను నా వద్దే పెట్టుకున్నాను. విద్యార్థుల భవిష్యత్తు, వారు ప్రపంచంతో పోటీపడేలా చేయడమే నా లక్ష్యం" అని సీఎం రేవంత్ చెప్పారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏటా సగటున రూ.1.08 లక్షలు వ్యయం చేస్తోందని, అంత ఖర్చు చేస్తున్నా విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ఎందుకు వెళుతున్నారో ఆలోచించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు. రానున్న ఐదేళ్లు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందిస్తామనే దీక్షబూనాలని కోరారు. తెలంగాణలోని 12 వేల గ్రామాల్లో ప్రతి విద్యార్థిలో రేవంత్ రెడ్డున్నారని, వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను పాటుపడతానని, ఉపాధ్యాయ సంఘాలు మాత్రం విద్యార్థుల సమస్యలపై కొట్లాడాలని చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా తనను పాస్ చేస్తారో, ఫెయిల్ చేస్తారో నిర్ణయించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. వద్దంటే విద్యాశాఖ వదిలేస్తానని, మీరు కోరుకున్నవారికే ఇస్తానని పేర్కొన్నారు.

## ప్రశ్నపత్రాల లీకేజీ నిరోధక బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**ఇప్పటికే ఆమోదముద్ర వేసిన లోక్‌సభ**
**లీకేజీలను సహించేది లేదు: మంత్రి జితేంద్రసింగ్**
**రాహుల్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు**




**న్యూఢిల్లీ, జూలై 30: మీడియా టుడే**
ప్రశ్నపత్రాల లీక్ ఘటనల్లో నిందితులకు కఠినమైన శిక్షలను ప్రతిపాదించే 'పబ్లిక్ పరీక్షల(అక్రమాల నిరోధక) సవరణ బిల్లు, 2026'ను రాజ్యసభ గురువారం ఆమోదించింది. ఈ బిల్లుకు ఇప్పటికే లోక్‌సభ ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. ఈ బిల్లు ప్రకారం.. ప్రశ్నపత్రాల లీకేజీకి, అక్రమాలకు పాల్పడిన వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా విధిస్తారు. కాగా, బిల్లుపై రాజ్యసభలో చర్చ జరిగినప్పుడు విపక్ష సభ్యులు ప్రభుత్వ తీరును విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీలను ఎలా ఆపాలన్నదానిపై దృష్టి పెట్టకుండా కేవలం కఠిన శిక్షలు విధించటానికి ప్రాధాన్యతనిస్తే.. లీకేజీలు ఆగవని కాంగ్రెస్ సభాపక్ష నేత మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. పరీక్షల వ్యవస్థను, సంబంధించిన సంస్థలను సంస్కరించి జవాబుదారీతనం తీసుకురానంత వరకూ లీకేజీలను అరికట్టలేమన్నారు. పాతబిల్లులోని శిక్షలను పెంచటం తప్ప కొత్త బిల్లులో మరేమీ లేదని, దీనివల్ల ఫలితం ఏమీ ఉండదని శివసేన (ఉద్ధవ్) ఎంపీ సంజయ్‌రౌత్ విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీ పట్ల ప్రభుత్వం ఎంతమాత్రం ఉదాసీనత ప్రదర్శించబోదని, దీనికి తాజా బిల్లే నిదర్శమని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ చెప్పారు. మరోవైపు, పేపర్ లీకేజీ బిల్లుపై బుధవారం లోక్‌సభలో చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ 'ఇడియట్స్', 'అంధభక్తులు' అంటూ అనుచిత మాటలు మాట్లాడారని, ఆయన మీద సభా హక్కుల ఉల్లంఘన కింద చర్యలు చేపట్టాలంటూ స్పీకర్‌కు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ నోటీసును సమర్పించారు. పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు ఆమోదం పొందడంపై సోనమ్ వాంగ్‌చుక్ హర్షం వ్యక్తం చేశారు. పరీక్షల్లోనే కాకుండా దేశ విద్యా వ్యవస్థలో సంస్కరణలు, సమగ్ర మార్పుల దిశలో ఇది తొలి అడుగు అంటూ ఆయన ఎక్స్‌లో ఓ వీడియో సందేశం షేర్ చేశారు.

## ఎరువులు, ఇంధన కొరత రాకూడదు

**ప్రత్యామ్నాయ ఇంధన వనరులను వేగంగా పెంచాలి**
**గల్ఫ్‌లోని భారతీయుల క్షేమానికి చర్యలు చేపట్టాలి**
**భారతీయ నావికా సిబ్బంది రక్షణ కూడా ముఖ్యమే**
**అన్ని శాఖలు ఏకతాటిపైకి వచ్చి పనిచేయాలి**
**అధికారులకు ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలు**
**వచ్చే ఖరీఫ్ వరకు ఎరువులకు లోటు లేదు**
**సీసీఎస్ కు వివరించిన క్యాబినెట్ సెక్రటరీ**



**న్యూఢిల్లీ, జులై 30 మీడియా టుడే**
పశ్చిమాసియాలో నాలుగు నెలలకు పైగా కొనసాగుతున్న ఘర్షణలు మరింత తీవ్రతరమవుతున్న నేపథ్యంలో.. ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అత్యవసరంగా భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశం నిర్వహించారు. ఈ సంక్షోభం వల్ల పడే ప్రభావం, వివిధ శాఖల సన్నద్ధతను ఈ సందర్భంగా సమీక్షించారు. విశ్వసనీయ వర్గాలు వెల్లడించిన సమాచారం మేరకు.. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తల వల్ల ముడి చమురు, ఎరువుల సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రధాని ఆదేశించారు. ముఖ్యంగా రాబోయే రబీ సీజన్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఎరువుల సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. పెట్రోలియం రంగాన్ని మరింత స్వయం సమృద్ధంగా (స్వావలంబన) మార్చాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. సౌర శక్తితోపాటు, శిలాజేతర ఇంధన వనరులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాలను వేగంగా పెంచడం ద్వారా సంక్షోభాల వల్ల వచ్చే ముప్పును తగ్గించుకోవచ్చని స్పష్టం చేశారు. నేషనల్ గ్యాస్ గ్రిడ్ విస్తరణను వేగవంతం చేయడం, పైపుల ద్వారా దేశవ్యాప్త సహజ వాయువు సరఫరాకు (పీఎన్‌జీ) మౌలిక సదుపాయాలను విస్తరించడం ద్వారా ఎల్‌పీజీపై ఆధారపడడాన్ని తగ్గించొచ్చని చెప్పారు. ఘర్షణ ప్రాంతాల్లో స్వదేశీ, విదేశీ నౌకల్లోని భారతీయ సిబ్బంది భద్రతపై ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. నావికా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్‌తోపాటు, అత్యవసర సాయం, సకాలంలో సమాచారం అందించేందుకు వీలుగా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# ఒడువని వాన

**రాష్ట్రవ్యాప్తంగా 2 రోజులుగా భారీ వర్షాలు**
**పొంగుతున్న వాగులు, వంకలు.. నిండుకుండల్లా చెరువులు**
**రిజర్వాయర్లలోకి భారీగా వరద.. ఎల్లంపల్లి 30 గేట్లు ఎత్తివేత**
**గోదావరిలో వరద ఉధృతి.. భద్రాచలం వద్ద 29 అడుగులకు**
**ఆల్మట్టి నిండటంతో కృష్ణానదిలోనూ మొదలైన వరద**
**గురువారం శ్రీశైలం వైపుగా లక్ష క్యూసెక్కుల ప్రవాహం**
**ఆనందంలో అన్నదాతలు.. పొలం పనులు వేగవంతం**
**మరో రెండురోజులు భారీ వర్షాలు: వాతావరణ కేంద్రం**



**హైదరాబాద్, జూలై 30: మీడియా టుడే**
ఎల్‌నినో కరువు భయాలు నెలకొన్నవేళ తెలంగాణపై వరుణుడు కరుణించాడు. రాజధాని హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా రెండురోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు ఏకమయ్యాయి. చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. ప్రధాన జలాశయాల్లోకి భారీగా వరద వచ్చిచేరుతోంది. గురువారం రాత్రి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 30 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. భారీ వర్షాలతో మురిసిపోతున్న అన్నదాతలు రెట్టించిన ఉత్సాహంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిని శ్రీనివ్ష?సరెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సచివాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదే శించారు. రాష్ట్రంలో మరో రెండురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు, కుమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో గురువారం భారీ వర్షాలు కురిశాయి. వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండగా చెరువులు నిండుకుండల్లా మారాయి. జగిత్యాల జిల్లా సారంగాపూర్ శివారులోని బతుకమ్మ కుంట కట్ట తెగింది. ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్ కొండాపూర్ వద్ద రోడ్డు కొట్టుకుపోయింది. శుక్రవారం జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. వరద ఉధృతికి దహెగాం మండలంలోని కుంచవెల్లి సమీపంలో పీపీరావు ప్రాజెక్టు ప్రధాన కాలువకు గండి పడింది. అత్యధికంగా సారంగాపూర్ మండలంలో 128.1 మిల్లీమీటర్లు, వెల్గటూరు మండలంలో 103.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరులో 183.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గురువారం రాత్రి 9 గంటల సమయంలో 3,90,300 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో ప్రాజెక్టు 30 గేట్లు ఎత్తి గోదావరిలోకి 4,50,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 4,38,054 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని, ఇందులో 1,65,000 ఎకరాల్లో మాత్రమే వరి సాగవుతుందని అధికారులు ముందస్తు అంచనా వేశారు. ఇప్పటివరకు 1,97,388 ఎకరాల్లో వివిధ పంటల సాగు చేయగా, ఇందులో వరి 1,13,346 ఎకరాల్లో ఉంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండు రోజులుగా ఏకదాటిగా వర్షం కురుస్తోంది. గురువారం అత్యధికంగా పలిమెల మండలంలో 155.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కాటారం అలుగువాగు పొంగటంతో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి-ఓడేడు గ్రామాల మధ్య మానేరుపై తాత్కాలిక రోడ్డు తెగిపోయింది. దీంతో భూపాలపల్లి జిల్లా నుంచి పెద్దపల్లి జిల్లాకు రాకపోకలు నిలిచిపోయాయి. సింగరేణి ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. ములుగు జిల్లా వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం క్రమంగా పెరిగి గురువారం సాయంత్రానికి 2.12 లక్షల క్యూసెక్కులకు చేరుకుంది. వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. వర్షాలతో వరంగల్ జిల్లాలో రైతులు మురిసిపోతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ చినుకు జాడలేక పంటలకు సాగునీటి ఇబ్బందులు ఎదురయ్యాయి. తాజాగా వరుణుడు కరుణించాడు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల్లో పత్తి పంట వేశారు. వర్షాభావంతో కొన్నిచోట్ల భూమిలోనే విత్తనాలు మాడిపోవటంతో రెండోసారి విత్తనాలు వేశారు.

## భారత సరిహద్దుల్లో చైనా జే- 20 యుద్ధ విమానాలు

**శాటిలైట్ చిత్రాల ద్వారా వెలుగులోకి**



**ఢిల్లీ, జూలై 30: మీడియా టుడే**
భారత సరిహద్దుకు సమీపంలో చైనా తన అత్యాధునిక 'జే-20 (మైటీ డ్రాగన్)' యుద్ధవిమానాలను మోహరించినట్లు శాటిలైట్ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. రాడర్లకు చిక్కకుండా ప్రయాణించగల అత్యాధునిక 'స్టెల్త్' సాంకేతికత ఉన్న ఫైటర్ జెట్లు చైనా వైమానిక దళంలో అత్యంత శక్తిమంతమైనవి. వాస్తవాధీన రేఖ సమీపంలోని జింజియాంగ్, డామ్‌జంగ్ వైమానిక స్థావరాల్లో చైనా 12 జెట్లను మోహరించడం గమనార్హం. జూన్ చివరివారం, జూలై ప్రారంభంలో ఈ మోహరింపులు చేపట్టినట్లు వాణిజ్య శాటిలైట్ సంస్థ వాంటోర్ సేకరించిన ఉపగ్రహ చిత్రాల్లో వెల్లడైంది. జూలై 9నాటి చిత్రాల ప్రకారం, జింజియాంగ్ ప్రావిన్స్‌లోని హోటన్ ఎయిర్‌బేస్‌లో 8 విమానాలు ఉన్నట్లు తేలింది. ఈ ప్రాంతం లడఖ్‌లోని లేహ్‌కు 389కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక టిబెట్‌లోని డామ్‌జంగ్ వైమానిక స్థావరంలో మరో 4 జే-20 జెట్లను గుర్తించారు. ఈ స్థావరం అరుణాచల్ ప్రదేశ్ (తవాంగ్)కు 344 కిలోమీటర్ల దూరంలో ఉంది. రెండు వారాల వ్యవధిలో ఎత్తయిన సైనిక స్థావరాల్లో 12 యుద్ధవిమానాలు కనిపించడం రక్షణ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత..

**వరంగల్, జులై 30 :మీడియా టుడే**
తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి (52) కన్నుమూశారు. ఇవాళ (2026 జులై 31) అర్ధరాత్రి 12:51 గంటలకు సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఈనెల 26న హనుమకొండలోని నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను రోహిణి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అత్యవసర చికిత్స అనంతరం హైదరాబాద్‌కు తరలించారు. పల్మనరీ ఎంబోలిజం (ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడం) కారణంగా గుండె ఆగిపోవడంతో దాదాపు 45 నిమిషాల పాటు వైద్యులు సీపీఆర్ చేశారు. ఆ తర్వాత ఆయన కోలుకున్నప్పటికీ, నాడీవ్యవస్థ స్పందన లేకపోవడంతో పరిస్థితి విషమించింది. ఆరు రోజుల పాటు యశోద ఆస్పత్రి వైద్యులు మాజీ ఎమ్మెల్యే ప్రాణాలు నిలబెట్టేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని యశోద ఆస్పత్రి యాజమాన్యం అధికారికంగా ధృవీకరించింది. కాగా, ఈరోజు ఉదయం 7 గంటలకు పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహాన్ని నర్సంపేటకు తరలించనున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ తెలిపారు. హనుమకొండలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన తర్వాత నర్సంపేటకు తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లికి భౌతికకాయాన్ని తరలించనున్నట్లు చెప్పుకొచ్చారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు నల్లబెల్లిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి వెల్లడించారు. అంతిమయాత్ర సజావుగా జరిగేలా బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు, ప్రజలందరూ సహకరించాలని ఎర్రబెల్లి దయాకర్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు, సుదర్శన్ రెడ్డి మృతితో బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.



# 4వ టౌన్ పోలీస్ స్టేషన్‌పై నిర్లక్ష్య ఆరోపణలు

- వరుస పిటీషన్లు ◆ ఆనవాలే లేని రికార్డులు
- చెత్తకుప్పలోకి పిటిషన్లు ◆ పిటిషన్లు పెండింగ్.. చర్యలు శూన్యం? బాధితురాలి ఆవేదన




**నిజామాబాదు జులై 30 (మీడియా టుడే ప్రతినిధి):**
న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన ఓ బాధితురాలి పిటిషన్లపై నెలల తరబడి చర్యలు తీసుకోలేదంటూ నిజామాబాద్ 4వ టౌన్ పోలీస్ స్టేషన్‌పై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వివిధ స్థాయిల్లో ఫిర్యాదులు చేసినప్పటికీ ప్రతి సారి సంబంధిత పోలీస్ స్టేషన్‌కే పంపించడం, అనంతరం ఎలాంటి విచారణ జరగకుండానే పిటిషన్లు మూసివేసినట్లు సందేశాలు రావడంతో బాధితురాలు తీవ్ర మనోవేదనకు గురైనట్లు సమాచారం.

బాధితురాలి కథనం ప్రకారం, ఈ ఏడాది ఏప్రిల్ 10న 4వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేసి రిసీవింగ్ కాపీ తీసుకున్నారు. అయితే అనంతరం కేసులో ఎలాంటి పురోగతి కనిపించలేదని ఆమె ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం, అవమానకర పోస్టులు, బెదిరింపులు కొనసాగాయని పేర్కొన్నారు.

దీంతో బాధితురాలు పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని ఆశ్రయించగా, అక్కడి నుంచి ఫిర్యాదును తిరిగి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపినట్లు తెలిసింది. అయినప్పటికీ విచారణ లేకుండానే పిటిషన్‌ను క్లోజ్ చేసినట్లు సందేశం వచ్చిందని ఆమె వాపోయారు. తర్వాత తెలంగాణ పోలీస్ అథారిటీని ఆశ్రయించగా, అక్కడి నుంచి కూడా చర్యలు తీసుకోవాలని కమిషనరేట్‌కు సూచనలు వెళ్లినట్లు సమాచారం. అయినా ఫలితం లేకపోవడంతో, మళ్లీ పిటిషన్ మూసివేసినట్లు సందేశం వచ్చినట్లు బాధితురాలు పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ మానవ హక్కుల కమిషన్‌ను కూడా ఆశ్రయించినట్లు తెలిపారు.

**నాలుగునెలలుగా న్యాయం కోసం తిరుగుతున్నానంటూ ఆవేదన**
ఏప్రిల్ నుంచి వరుసగా పలు అధికారులను కలుస్తూ పిటిషన్లు ఇస్తున్నప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించడం లేదని బాధితురాలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఫేస్ బుక్లో ఇంస్టాగ్రామ్ లో తప్పుడు ప్రచారాలు చేస్తున్న వ్యక్తి పై చర్యలు నిల్. ఆ ప్రచారం కారణంగా మానసిక ఒత్తిడికి గురై చికిత్స కూడా పొందాల్సి వచ్చిందని తెలిపారు.

**ఇలాంటి కేసులు రాష్ట్ర వ్యాప్తంగా చాలానే ఉన్నాయ్ అయినా ఎందుకు ఈ నిర్లక్ష్యం**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కేసులు నమోదైతున్న తమవిధుల నుండి తప్పించుకోడానికి 4టౌన్ పోలీస్ అధికారి వైఖరి పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని బాధితురాలి ఆవేదన వ్యక్తం చేస్తుంది.

**చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్**
తన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై భారతీయ న్యాయ సంహిత (దీచీూ), సమాచార సాంకేతిక చట్టం (ఐ ూఖీ)తో పాటు అవసరమైన ఇతర చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాల్సిందిగా బాధితురాలు కోరుతున్నారు. అలాగే పోలీసుల నిర్లక్ష్యంపై శాఖాపరమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**అధికారుల స్పందన తెలియాల్సి ఉంది**
ఈ ఆరోపణలపై సంబంధిత పోలీస్ అధికారుల అధికారిక స్పందన ఇంకా అందుబాటులోకి రాలేదు. పిటిషన్ల పరిష్కారంలో జరిగిన జాప్యానికి గల కారణాలు ఏమిటి? ఫిర్యాదులపై ఏ మేరకు విచారణ జరిగింది? అనే అంశాలపై పోలీస్ శాఖ వివరణ ఇవ్వాల్సి ఉంది.

## నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన



**త్రిపురారం ( మీడియా టుడ జూలై 30 నల్లగొండ జిల్లా బ్యూరో**
త్రిపురారం మండల కేంద్రంలో SRDS (VB-G RAM G) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా, నేడు త్రిపురారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాము. అనంతరం ఎంపీడీవో శ్రీమతి విజయకుమారి గారికి వినతిపత్రం సమర్పించాము. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, ఉద్యోగ భద్రత, సముచిత వేతనాలు మరియు ఇతర న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము. "మా డిమాండ్లు న్యాయమైనవి వాటి సాధన కోసం మా పోరాటం శాంతియుతమైనది ."కార్యక్రమంలో పాల్గొన్నవారు:- APO: ఎన్. శ్యామల- EC: శంకర్ - TA\T: అలీ, కిరణ్, క్రిష్ణ, బాలరాజు- జూలు: అశోక్, స్వప్నూRDS (VB-G RAM G) ఉద్యోగులుమండలం: త్రిపురారంజిల్లా: నల్గొండ

## 31న భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో జరిగే సెమినార్ నీ జయప్రదం చేయండి

### పాల్వంచ జగతయ్య ఐ లు జిల్లా ఉపాధ్యక్షులు

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జూలై 30:రామన్నపేట,ప్రతినిధి**



జులై 31న ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ మూడవ వర్ధంతి సందర్భంగా 31న భువనగిరి బార్ అసోసియేషన్ హాల్లో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ సైబర్ క్రైమ్స్ అనే అంశం పై సెమినార్ జరుగుతుందనీ పాల్వంచ జగతయ్య జిల్లా ఉపాధ్యక్షులు తెలిపారు. ముఖ్య అతిథి సి వి ఎల్ ఎన్ మూర్తి హైకోర్టు సీనియర్ న్యాయవాది. ముఖ్య అతిథులు కొన్ని సత్యనారాయణ ఐ లు రాష్ట్ర అధ్యక్షులు,కే. పార్థసారథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మందడపు శ్రీనివాసరావు బార్ కౌన్సిల్ మెంబర్,నీసంగి విద్యాసాగర్ బారసోసియేషన్ అధ్యక్షులు భువనగిరి మామిడి వెంకటరెడ్డి ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడుతర నీ వారు అన్నారు. సభానంతరం ఇస్మాయిల్ కుమారుడు ఎండీ నేహాల్ భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది యువ న్యాయవాదులు, న్యాయవాదులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ ఐ లు జిల్లా కమిటీ సభ్యులు యాదాసు యాదయ్య గడ్డం నరసింహ జితేందర్ అంకం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 4న నూతన చేనేత సహకార సంఘాల అధ్యక్షుల

# అవగాహన సదస్సు జయప్రదం చేయండి



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జూలై 30:**
రామన్నపేట, ప్రతినిధి రామన్నపేట మండలం వెల్లంకి సిరి పురం బోగారం తుమ్మల గూడెం జనంపెల్లి రామన్నపేట గ్రామంలో కరపత్రం ఆవిష్కరణతెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 4న నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులకు హైదరాబాదులోని కర్నాటి గార్డెన్స్ లో అవగాహన రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం ఉపేందర్ తెలిపారు. రామన్నపేట మండలం వెల్లంకి,సిరిపురం ,బోగారం, తుమ్మలగూడెం, జనంపెల్లి, రామన్నపేట గ్రామాలలో చేనేత సహకార సంఘాల అధ్యక్షులు అందర్నీ కలిసి ఆహ్వానించి సమావేశంలో పాల్గొని రాష్ట్ర కార్యదర్శి ముసుగు నరహరి రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం ఉపేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఏర్పడి చేనేత కార్మికుల కోసం చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం నాటి నుండి నేటి వరకు నిరంతరాయంగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా చేనేత పరిశ్రమ అభివృద్ధి - కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. 2013లో జరిగిన చేనేత సహకార సంఘాల ఎన్నికల తర్వాత ప్రభుత్వాలు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్న క్రమంలో సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా 2026 జూలైలో ఎన్నికలు జరిగిందని అన్నారు నూతన పాలకవర్గాల సభ్యులకు సహకార సంఘాల బలోపేతం కార్మికుల సంక్షేమం గురించి సహకార సంఘాల చట్టాలపై అవగాహన కల్పించడం కోసం సీనియర్ రిటైర్డ్ అధికారి మూనాస వెంకటేశం సీనియర్ రిటైర్డ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ చే అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశ అనంతరం తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులకు అభినందన సభ జరిపి మెమొంటోలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వెల్లంకి పాలకవర్గ సభ్యులచే ఆగస్టు 4న జరిగే సభాకార పత్రాన్ని ఆవిష్కరించడం జరిగిందిఈ కార్యక్రమంలో రామన్నపేట మండలం నాయకులు గంజి అశోక్, సంగిశెట్టి మహేష్,వెల్లంకి చేనేత సహకార సంఘం అధ్యక్షులు మిర్యాల ఉపేందర్,బోగారం అధ్యక్షులు వనం కృష్ణ, తుమ్మలగూడెంఅధ్యక్షులు రవ్వ నరసింహ, జనంపెల్లి అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, రామన్నపేట అధ్యక్షులు పెండం వేణు కుమార్ ,ఎల్లంకి కార్యదర్శి రుద్ర వెంకటేశం,డైరెక్టర్ రావిటి రమేష్,వనం వెంకటేష్,గంజి నరసింహ తదితరు పాల్గొన్నారు.

## నాగారం గ్రామంలో సోక్ పీట్ల (ఇంకుడు గుంతలు)

# నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీడీవో : జలంధర్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ జూలై : 30**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి. జలందర్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రెండు సోక్‌పిట్ల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేయడంలో భాగంగా సోక్‌పిట్ల నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేసి, నిర్మాణ స్థలాలను మార్కింగ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామానికి రెండు చొప్పున సోక్‌పిట్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసి, గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న మొక్కల నాటడం (ఫిట్టింగ్ ప్లాంటింగ్) పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సోక్‌పిట్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలను పాటించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జి. జలందర్ రెడ్డి గ్రామస్తులకు ఎల్-నినో (జుశ్రీ చీఱశీ) ప్రభావం, వాతావరణంపై దాని ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సలీం పాష, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్విని, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం సోషల్ మీడియా కోఆర్డినేటర్



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 30 న్యూస్ :**
ఈరోజు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారిని వారి నివాసంలో మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంకంగారి వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, సోషల్ మీడియా ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెల్లా రమేష్ గౌడ్, గడ్డం జనార్ధన్ పాల్గొన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు నాయకులు తెలిపారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో వేగంగా కొనసాగుతున్న

# 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (SIR) కార్యక్రమం

- అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడమే లక్ష్యం: దేప భాస్కర్ రెడ్డి (డీబీఆర్)

- మరింత కష్టపడి పనిచేయాలని బీఎల్‌ఏలకు పిలుపు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 30 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం, ఎన్టీఆర్ నగర్ డివిజన్లలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ూజజ) పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ూ×=) కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి (డీబీఆర్) పాల్గొని బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూూ), బూత్ లెవెల్ అధికారులు (దీూూ)లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీబీఆర్ మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యే వరకు బీఎల్‌ఏలు మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న స్వల్ప సమయంలోనే ప్రతి ఇంటికి చేరుకుని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. గత కొన్ని రోజులుగా ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి, నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో అవసరమైన మార్పులు, సవరణలు వెంటనే చేయించుకోవాలని కాంగ్రెస్ నాయకులు కేఎల్ఆర్, దేప భాస్కర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో కాంగ్రెస్ బీఎల్‌ఏలతో విస్తృతస్థాయి సమావేశం



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) , జూలై 30 న్యూస్**
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ప్రశాంతి హిల్స్ డివిజన్--58లో కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏల (దీశీశ్రీ్త రావజవశ్రీ ాస్త్రవత్‌ం)తో విస్తృతస్థాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎలిమినేటి అమరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) వ్యక్తిగత సహాయకుడు హన్మంతరావు, పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు తదితరులు హాజరయ్యారు. సమావేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమంపై బీఎల్‌ఏలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌ఏల పాత్ర, ఓటర్ల నమోదు, ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, బీఎల్‌ఓలతో సమన్వయం, ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై వివరంగా చర్చించారు. అనంతరం బీఎల్‌ఏలు అడిగిన సందేహాలకు నాయకులు సమాధానాలు ఇస్తూ, అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. గడువు ముగిసేలోపు ప్రతి ఇంటిని సందర్శించి, ఒక్క అర్హుడూ ఓటరు జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకుండా కృషి చేయాలని బీఎల్‌ఏలకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియను పరిశీలించిన మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 30 న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ బాలాపూర్ డివిజన్ మల్లాపూర్, బడంగ్‌పేట్ డివిజన్ ఇందిరానగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ డివిజన్ పరిశీలకులు సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 3తో ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియ గడువు ముగియనున్నందున ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని వారు లేదా ఓటరు నమోదు పూర్తిచేయని వారు వెంటనే అప్రమత్తం కావాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంబంధిత బీఎల్‌ఏ (దీూూ) లేదా బీఎల్ఓ (దీూూ)లను సంప్రదించి తమ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. టు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు, శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్న ఆమె, ప్రతి అర్హుడూ ఎన్యుమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించి, బీఎల్ఓల ద్వారా ఆన్‌లైన్ నమోదు కూడా పూర్తయ్యేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు.

## డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో SIR కార్యక్రమం నిర్వహణ

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**జూలై 30 న్యూస్ :**



మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని బస్తీ దవాఖాన, భగత్ సింగ్ నగర్ వద్ద ఈరోజు ూ×= కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరియు తప్పుల సరిదిద్దడం లక్ష్యంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు నల్లంకి ధనరాజ్ గౌడ్ పాల్గొని, ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, అలాగే చిరునామా మార్పులు, వయస్సు అర్హత వచ్చిన యువతీ యువకులు వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత ముఖ్యమో వివరించి, ఎవరూ తమ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకూడదని ఆయన పిలుపునిచ్చారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, మరియు బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించారు. కార్యక్రమం సందర్భంగా ఓటరు నమోదు ఫారాలు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన సాంకేతిక సహాయం కూడా అందించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ బాబురావు జన్మదిన వేడుకలు

### -తపస్వి తేజో నిలయంలో అన్నదాన కార్యక్రమం




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 30 :**

ఆర్మూర్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 డి లయన్ జి. బాబురావు పిఎంజెఎఫ్ ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జన్మదినం సందర్భంగా గురువారం అనాధ పిల్లల కు తపస్వి తేజో నిలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లీడర్ శ్రీనివాస్, సెక్రటరీ గుమ్మల మధు, సభ్యులు అల్జాపూర్ రాజేష్, కుంటాల నరేందర్, గుజరాతి గంగా ప్రకాష్, చేపూర్ గణేష్, యాదగిరి గౌడ్ దాచేపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## బీరంగూడ డివిజన్‌లో ఘనంగా గురుపౌర్ణమి మహోత్సవాలు

### వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 30 :**

పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ఐ శ్రీనివాస్ నగర్ కాలనీ, షిరిడి సాయి కాలనీ, బీరంగూడ శివాలయం గోశాలలోని సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాట సుధా శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కక్కిరేణి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ద్వారా రూ.50 వేల విలువైన 55 అంగుళాల సాంసంగ్ ఎల్ ఈ డి 4ఖ టీవీ బహుకరణ

### పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, జూలై 30: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామ వాస్తవ్యులు పారేపల్లి బిక్షపతి తమ తండ్రి చంద్రయ్య జ్ఞాపకార్థంగా హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ద్వారా కక్కిరేణి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సుమారు రూ.50,000/- విలువగల 55 అంగుళాల సాంసంగ్ ఎల్ ఈ డి 4ఖ టీవీని బహుకరించడం ఎంతో అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేటి డిజిటల్ విద్యా విధానంలో ఇలాంటి ఆధునిక సాంకేతిక పరికరాలు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ టీవీ ద్వారా డిజిటల్ పాఠాలు,విద్యా వీడియోలు,సృజనాత్మక అభ్యాస కార్యక్రమాలను విద్యార్థులకు మరింత సమర్థవంతంగా అందించే అవకాశం లభిస్తుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ,విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు వస్తున్న పారేపల్లి బిక్షపతి కి,అలాగే హార్ట్ ఫుల్ నెస్ సంస్థకు పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇదే విధంగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్,ఉప సర్పంచ్ నడిగోటి పాండు, ఉపాధ్యాయులు గణేష్ , గోపాల్ రెడ్డి,కృష్ణ,ప్రశాంతి , సంధ్య,పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్ ఎ ఎ పి సి చైర్మన్ చిల్ల ప్రేమలత మురళి కృష్ణ,గ్రామ పెద్దలు, మాదూరి సోమేశ్వరరావు, సామాజిక కార్యకర్త వేముల సైదులు,చిల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలినో వాతావరణ పరిణామాలపై రైతులకు అవగాహన సదస్సు

### మండల ప్రత్యేక అధికారి జగన్నాథ రావు

**మీడియా టుడే వలిగొండ జూలై : 30**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్పురం గ్రామంలో గురువారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రస్తుత ఎలినినో వాతావరణ పరిణామాలు వ్యవసాయ రంగం పై ప్రత్యామ్నాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎలినినో వాతావరణ ప్రభావంతో జూలై నెల నాటికి గత సంవత్సరంతో పోల్చితే తక్కువ వర్షపాతం నమోదు అయ్యిందని నేటికి లోటు వర్షపాతం ఉన్నందున వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు మండల ప్రత్యేక అధికారి జగన్నాథ రావు, మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి అవగాహన కల్పించారు. ఎలినినో ప్రభావం ఆగస్టు మరియు సెప్టెంబర్ మాసంలో తీవ్రంగా ఉంటుందని అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావటం మరియు వర్షాలు కూడా పడే అవకాశం లేదని వాతావరణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉన్నందున వరి వేసే రైతులు ఆరు తడి పంటలు వేసుకోవాలని సూచించడం జరిగినది. ఒక ఎకరా వరి పండించే నీటితో ఆరుతడి పంటలు 5 నుండి 6 ఎకరాలు పండించవచ్చని రైతులకు చెప్పారు. నీటి లభ్యత తక్కువ కారణంగా రైతులు వరి వేసి భవిష్యత్తులో నష్టపోవద్దని కందులు, పేసర్లు,నువ్వులు ,ఉలవలు,మినుముల ,కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గ చూపి అధిక లాభాలు పొందాలని అలాగే సేంద్రియ పద్ధతుల్లో తక్కువ పెట్టుబడితో పంటలను సాగు చేయాలని అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బద్దం కరుణశ్రీ, సహకార సంఘం డైరెక్టర్ జహంగీర్, వ్యవసాయ విస్తరణ అధికారి గోపీనాథ్, పంచాయతీ కార్యదర్శి స్నేహ లత,సిబ్బిలు సరిత, రాజేశ్వరి రైతులు భాగ్యమ్మ, రమేష్, పుట్టరెడ్డి, పద్మరెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఆసుపత్రిలో అకస్మికంగా సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నాగార్జునసాగర్ నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి రోగులతో మాట్లాడి వారి సాధకబాధకాలను తెలుసుకున్న నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడుతూ విస్తుపోయే నిజాలను వారి వద్ద నుంచి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సమయపాలన పాటించకపోవడంతో పాటు, అత్యవసర సేవలకు వినియోగించాల్సిన మందులను అందుబాటులో లేవని తెలుసుకొని స్టాక్ రిజిస్టర్ లను, ఇండెంట్ పెట్టిన మందులను స్టోర్ రూమ్ లో పరిశీలించారు. హాస్పిటల్ ను సందర్శించడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కు,రోగులు ఒక్కసారిగా గుమ్మికూడి ఆసుపత్రికి వచ్చిన తర్వాత వారు ఎదుర్కొంటున్న సమస్యలను గత ప్రభుత్వంలో బాలింతలకు అందించిన కెసిఆర్ కిట్టుగాని, అప్పుడే పుట్టిన బిడ్డలకు అందాల్సిన వ్యాక్సిన్లు గాని అందుబాటులో ఉండడం లేదని,డాక్టర్లు ఎవరు సమయపాలన పాటించకుండా అత్యవసర సేవలకు అందుబాటులో ఉండడం లేదన్న విషయాన్ని ఆయన ఆయన దృష్టికి తీసుకొచ్చారు రోగులు. అనంతరం నోముల భగత్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాయకులు చేతులో కత్తెర్లు పట్టుకొని బిఆర్ఎస్ పార్టీ హయాంలో నిర్మాణం చేపట్టిన భవనాలను ప్రారంభించడానికి మాత్రమే తిరుగుతున్నారన్న విషయాన్ని కత్తెర్ల కాంగ్రెస్ అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని హంగు,ఆర్భాటాలకు వృధా చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు వైద్యం అందించడానికి ఖర్చు చేస్తే బాగుంటుందని,గతంలో బాలింతలకు అందించిన కెసిఆర్ కిట్టు లాంటి పథకాలకు కేసీఆర్ పేరు వింటేనే దడుచుకునే ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం పేరు మార్చుకొని అయినా పేదలకు సంక్షేమ పథకాలను అందించాలని హితవు పలికారు. కమలా నెహ్రూ ఆసుపత్రికి చైర్మన్ గా ఉండే స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నియోజకవర్గంలోని పేదలకు వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే పేదల కోసం సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ముందు ధర్నా చేయడానికి కూడా బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందని మండిపడ్డారు నోముల భగత్. ఈ కార్యక్రమంలో చెన్ను సుందర్ రెడ్డి,హీరే కార్ రమేష్, లక్మాల మధు బాబు,సయ్యద్ మక్సూద్,మహమ్మద్ గని, కోడా విజయ్,యాల విజయ్, ఆదాసు విక్రమ్,బండారు లక్ష్మీనారాయణ,జిలాని,కోడా కోదండ,నజీర్,మంద శాంతకుమారి,రఫీ,లక్ష్మణ్ నాయక్,అర్జున్ నాయక్, మహేష్ నాయక్,ధారా రవి, బహదూర్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా మహిళా కమిషన్

### రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ్ రెడ్డి

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 30 :**

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గంలోని బీరంగూడ బాలాజీ గ్రాండ్ కన్వెన్షన్ సెంటర్ లో అమీన్ పూర్, కిష్టారెడ్డి పేట్, సుల్తాన్ పూర్, బీరం గూడ హైస్కూళ్ళ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత మహిళలు ఎవ్వరూ ఒంటరి కాదని వారికి అండగా మహిళా కమిషన్ ఉందన్నారు. విద్యార్థినులను, మహిళలను చైతన్య పరిచే విధంగా.. వారికి రక్షణ కల్పించే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా అనగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు, పోక్సో యాక్ట్, మెన్స్ట్రువల్ హైజీన్, పౌష్టికాహారం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 500 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ కార్యదర్శి పద్మజ రమణ, ఎస్ఓ లు భారతి, సుల్తానా, కౌన్సిలర్ కవిత రెడ్డి, అమీన్ పూర్ సీఐ ప్రవీణ్ రెడ్డి, షి టీమ్స్ ఎస్.ఐ శ్యామ్ సుందర్, జిల్లా వైద్య విద్య అధికారి శ్రీనివాస్ రావ్, మండల విద్యాధికారి సుధాకర్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోత్స్న , సైకాలాజిస్ట్ నాగేంద్ర, ఐసీపిఎస్ అధికారి రత్నం, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ యాదగిరి, సఖి సెంటర్ కల్పన, నాలుగు హైస్కూళ్ళ హెచ్.యం లు, సిబ్బంది పాల్గొన్నారు.




## బీరంగూడ డివిజన్ పరిధిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### సాయిబాబా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ దంపతులు



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 30 :**

పవిత్ర గురుపౌర్ణమి సందర్భంగా అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధికి చెందిన సాయి కాలనీ, ఎన్ఆర్ఐ కాలనీలలో సాయిబాబా గురుపౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ప్రముఖ నాయకులు నందారం నరసింహ గౌడ్, సతీమణి (కుటుంబ సమేతంగా) ప్రత్యేక అతిథులుగా విచ్చేసి, సాయిబాబా వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తిపూర్వకంగా పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, సాయిభక్తులు నందారం నరసింహ గౌడ్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో బాబావారికి వేదమంత్రాల మధ్య అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు హారతి కార్యక్రమాలు జరిగాయి. బాబా ఆశీస్సులు కాలనీ ప్రజలందరికీ, రాష్ట్ర ప్రజలందరికీ సంపూర్ణంగా లభించాలని ఈ సందర్భంగా నరసింహ గౌడ్ దంపతులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజ్, స్థానిక ప్రజలు, సాయిబాబా భక్తులు, కాలనీ సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబావారి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ చేపట్టారు.

# సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురువాలి

**మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రులు పూజలు**

**స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే ,జూలై 30**

సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. జిల్లా పర్యటనలో భాగంగా వేములవాడ కు చేరుకున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మంత్రులకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోకి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, సంజయ్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి.. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. అలాగే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జూలై 30వ తేదీ నుండి ఆగస్టు 1వ తేదీ వరకు సత్వర సద్యఃసువృష్టి (సకాల వర్షప్రాప్తి) కోసం ఋశ్యశృంగ ప్రతిష్ఠ, వరుణయాగం, వరుణ పర్జన్య జపానుష్ఠానాలు, హవనాలు, శ్రీ భీమేశ్వర స్వామివారికి సంతత ధారాభిషేకం నిర్వహించనున్నారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు యాగశాలలో వరుణయాగాన్ని అధికారికంగా ప్రారంభించారు. భీమేశ్వర సదన్‌లోని ఈశాన్య మూలలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం భీమేశ్వర సదన్‌లో ఏర్పాటు చేసిన వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా గౌరవ ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారు శాలువాలతో గౌరవ మంత్రులను సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, వరుణయాగం అనేది కేవలం ఆధ్యాత్మిక క్రతువే కాకుండా లోకకళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించే మహోన్నత వైదిక సంప్రదాయమని పేర్కొన్నారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడం ద్వారా చెరువులు, కుంటలు, జలాశయాలు నిండిపోతాయని, భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతులకు సాగునీరు సమృద్ధిగా లభించి పంటలు బాగా పండుతాయని తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిస్తే రైతులు ఆర్థికంగా బలోపేతం అవడంతో పాటు రాష్ట్రం వ్యవసాయరంగంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని, ప్రజలకు తాగునీటి సమస్యలు తీరడంతో పాటు పర్యావరణ సమతుల్యత కూడా నెలకొంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, తెలంగాణ సస్యశ్యామలంగా వెలుగొందాలని ఆకాంక్షిస్తూ ఈవరుణయాగాన్నినిర్వహిస్తున్నట్లుతెలిపారు. ాార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి రమాదేవి, అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ అంజనేయులు



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం,జూలై 30:**

పిట్లం మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిట్లం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అంజనేయులు సూచించారు. పాడైపోయిన లేదా పగుళ్లు ఉన్న ఇళ్లలో ఉండవద్దని, అత్యవసర పరిస్థితులు మినహా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విద్యుత్ స్థంబాలు, తెగిపోయిన విద్యుత్ తీగల వద్దకు వెళ్లరాదని, బోర్ మోటార్లు వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగులు, వంతెనలు, నదులు పొంగి ప్రవహిస్తున్న సమయంలో కాలినడకన గానీ, వాహనాలతో గానీ దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో సంచరించకుండా ఉండాలని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. తాగునీటిని మరిగించి మాత్రమే. వినియోగించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే ఈత, చేపల వేట లేదా సెల్ఫీల కోసం వరద ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరిస్తూ, ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉంటూ పోలీసు, రెవెన్యూ అధికారుల సూచనలు పాటించాలని ఎస్ఐ అంజనేయులు కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ప్రారంభించుకునేలా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 30**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణాలను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆత్మకూర్, అమరచింత మండలాల ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల్లో ఉన్న గుడిసెల్లో నివసించే వారిని పూర్తిస్థాయిలో ధృవీకరించి, అర్హులైన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వ లాగిన్‌లో తమ వద్దకు పంపాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై కూడా ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల జాబితాను పరిశీలించి, వారిని వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా చైతన్యం కల్పించాలని ఆదేశించారు. ఆర్థిక కారణాలతో వారు ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితి ఉంటే వారికి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణాలను ఇప్పించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఒకవేళ మంజూరైన గృహాన్ని నిర్మించేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపకపోతే, సంబంధిత నిబంధనల ప్రకారం వారి మంజూరును రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా ఆ గృహాన్ని మరో అర్హులైన నిరుపేద కుటుంబానికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థులు పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి అనంతరం ఆత్మకూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను (జెడ్పీహెచ్ఎస్ బాయ్స్) సందర్శించిన కలెక్టర్, అక్కడ నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేసి అందజేయాలని పాఠశాల అధికారులను ఆదేశించారు. అవసరమైన చర్యలు తీసుకొని నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదే పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మమేకమై, పాఠశాలలో అందుతున్న భోజనం, వసతులు, బోధన తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ప్రోత్సహించారు ్మ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ స్థల పరిశీలన ఆత్మకూర్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, భవన నిర్మాణ నమూనా (మ్యాప్)ను పరిశీలించి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. నిర్మాణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించి, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు .అనంతరం కలెక్టర్ ఆత్మకూరు పట్టణంలో ఐదో వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న బైని జానకమ్మ అనే లబ్ధిదారురాలు ఇంటిని కలెక్టర్ సందర్శించారు. ఇంటి నిర్మాణం పనుల గురించి లబ్ధిదారులతో ఆరా తీసిన కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఆత్మకూరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహాన్ని సందర్శించి పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో హౌసింగ్ పీడి విటోబా, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వర్షం వస్తే చాలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్న ఝరి-బి గ్రామ ప్రజలు

**లో-లెవల్ బ్రిడ్జిపై వరద ఉధృతి గ్రామానికి రాకపోకలు నిలిచివేత**

**కొత్త వంతెన నిర్మించాలని గ్రామస్తుల వేడుకోలు.**



**తానూర్ జూలై 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

భారీ వర్షాలు కురిసినప్పుడల్లా తానూర్ మండలంలోని ఝరి-బి గ్రామ ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామ పొలిమేర వద్ద ఉన్న లో-లెవల్ బ్రిడ్జిపై వరద నీరు ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులో వరద ఉధృతి పెరిగి, లో-లెవల్ బ్రిడ్జిపై నుంచి నీరు భారీగా ప్రవహించింది. దీంతో గ్రామ ప్రజలు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి గ్రామానికి వచ్చే మార్గం కూడా పూర్తిగా మూసుకుపోయింది. గ్రామంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆసుపత్రికి తరలించే పరిస్థితి కూడా లేకుండా పోతోందని గ్రామస్థులు చెబుతున్నారు. అత్యవసర వైద్య సేవలు అవసరమైన సమయంలో కూడా వరద కారణంగా బ్రిడ్జి దాటలేక ప్రాణాలతో పోరాడాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను ఎన్నో సంవత్సరాలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి, ప్రస్తుతం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చి కొత్త వంతెన నిర్మించాలని కోరినా ఫలితం లేకపోయిందని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రం గ్రామానికి వచ్చి ఓట్లు కోరుతారని, కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలు పంపించామని చెబుతున్నారని, అయితే ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓట్లు తీసుకున్న తర్వాత తమ కష్టాలను పట్టించుకునే నాయకులు కనిపించడం లేదని వారు అన్నారు. వరద పరిస్థితి గురించి సమాచారం అందుకున్న తానూర్ ఎంపీడీవో శ్రీధర్ మరియు తహసీల్దార్ మహేందర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గ్రామ సర్పంచ్ కమలాబాయి బాబన్న, ఉపసర్పంచ్ స్వప్న అనిల్తో కలిసి బ్రిడ్జిని పరిశీలించి, ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఎవరూ బ్రిడ్జిపైకి వెళ్లకుండా రెండు వైపుల చెట్లు, పొదలను అడ్డంగా ఉంచి రాకపోకలను నిలిపివేశారు. ప్రజలు వరద నీటిలో చిక్కుకోకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అధికారులను వేడుకుంటూ, ప్రతి ఏడాది వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ గ్రామానికి శాశ్వత పరిష్కారంగా హై-లెవల్ బ్రిడ్జి (ఎత్తైన వంతెన) నిర్మించాలని కోరారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతమై ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని గ్రామస్థులు హెచ్చరించారు.

## రామన్నపేట మండల స్థాయి సమీక్ష సమావేశం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జూలై 30: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జలసిరి కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయడం మరియు అరుతడి (ప్రత్యామ్నాయ) పంటల సాగును ప్రోత్సహించడంపై అధికారులు చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి శోభారాణి (జెడ్పీ సీఈఓ) మాట్లాడుతూ కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రతి గ్రామంలో జలసిరి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత,ప్రతి రైతు పొలంలో ఫామ్ పాండ్ (పత్తి కుంట) ప్రతి గ్రామానికి ఊట కుంట నిర్మాణం చేపట్టడంతో పాటు,రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలని సర్పంచులు మరియు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డ,ఎంపీడీఓ రాములు,తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి,ఎంపీఓ రఫీ,ఏపీఓ వెంకన్న,ఏఐఏ ఏజాజ్ అలీ ఖాన్,ఏపీఎం జానీ,అలాగే మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సంఘం అధ్యక్షురాలు సి.సిలు,మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పిట్లంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం,జూలై 30:**



లయన్స్ క్లబ్ ఆఫ్ పిట్లం ఆధ్వర్యంలో శ్రీ జి. బాబురావు (గ్రా×ణ) గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పిట్లం బస్ స్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు శ్రీ జి. బాబురావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. కార్యక్రమం సేవా భావాన్ని ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ పటేల్, కార్యదర్శి మారుతి రెడ్డి, ట్రెజరర్ బాలు, జోన్ చైర్మన్ ్గ(జ) నారాయణ, జిల్లా చైర్మన్లు (ణజలు) రాజు కుమార్, కిషన్, చంద్రశేఖర్, ధన్నారపు సంతోష్, అశోక్ గౌడ్‌తో పాటు పలువురు లయన్స్ సభ్యులు పాల్గొని భక్తులకు, ప్రయాణికులకు అన్నదానం చేశారు.

## పదవి విరమణ చేసిన రామిల్లి భూమన్న కు సన్మానం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 30 :**

ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్ తాసిల్దార్ ఆఫీస్ లో రామిల్లి భూమన్న సబర్డినేటర్ అటెండర్ పదవి విరమణ సందర్భంగా డొంకేశ్వర్ తాసిల్దార్ ఆఫీస్ లో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ తహసిల్దార్ జి. ప్రసాద్, నవీపేట్ తహసిల్దార్ వెంకటరమణ, విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ మహిపాల్ చారి, డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు గణేష్ గౌడ్. ఆర్ ఐ నితీష్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ మాతృమూర్తి మృతి కి మాజీ మంత్రి నివాళి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 30**

వనపర్తి మండలం నాగమ్మ తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ మాతృమూర్తి ముడావత్ .ఘూంసి మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘూంసి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గారి వెంట వాకిటి శ్రీధర్, జాత్రు నాయక్, శేఖర్ నాయక్,శంకర్ నాయక్,చిట్యాల రాము, గ్రామ సర్పంచ్ రాజి బాయ్,గోవిందు, నాయక్, ఉపసర్పంచ్ హనుమంతు నాయక్, సక్రు నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభం

**ప్రారంభించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 30 :**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో రూ. 12 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ప్రారంభించారు. ఈ సందర్భంగా నటరాజ విగ్రహం, సప్త మాతృకల విగ్రహాలు, గార్డెన్, మొక్కలు, భారీ శివుడి విగ్రహాన్ని వారు పరిశీలించారు

# కడెం ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఎస్పీ వరద పరిస్థితులపై సమీక్ష

**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**- నీటి ప్రవాహ ప్రాంతాలకు వెళ్లొద్దని హెచ్చరిక**



**నిర్మల్ జూలై 30.మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ గురువారం కడెం ప్రాజెక్టును సందర్శించి వరద పరిస్థితులను సమీక్షించారు. ప్రాజెక్టు నీటి మట్టం, వరద ప్రవాహం, లోతట్టు ప్రాంతాల పరిస్థితులను పరిశీలించిన వారు సంబంధిత అధికారులతో సమావేశమై భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే రెండు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు.కడెం ప్రాజెక్టు, వాగులు, వంకలు, చెరువులు వంటి నీటి ప్రవాహ ప్రాంతాలకు ఎవరూ వెళ్లరాదని, సెల్ఫీలు లేదా వీడియోలు తీసేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అలాగే గొర్రెల కాపరులు, పశువుల కాపరులు, మత్స్యకారులు వరద ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలను దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు.పాత ఇళ్లు, గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్పీ, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ఎలాంటి ఆపత్కాల పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించా లని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ పీడీ విజయలక్ష్మి, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, కడెం మండల తహసీల్దార్, ఎంపీడీవో, విద్యుత్ శాఖ అధికారులు, కడెం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, జిల్లా డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ సీఐ సత్యనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘట్కేసర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మీడియా టుడే/మేడ్చల్**



**మల్కాజిగిరి జిల్లా: జూలై 30**
సాదాబైనామా, భూ భారతి పెండింగ్ అప్లికేషన్లు, గ్రామాల రీసర్వే, ఎలక్ట్రోల్ ఎన్రోల్మెంట్ (సర్) పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి.గురువారం ఘట్కేసర్ మండల తహసీల్దార్ కార్యాలయంను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదా బైనామా, భూ భారతి పెండింగ్ అప్లికేషన్లను, గ్రామాల రీసర్వే, ఎలక్ట్రోల్ ఎన్రోల్మెంట్ (సర్) పరిశీలించి పెండెన్సి త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దారును ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూమి రికార్డుల సమగ్ర పోర్టల్ భూభారతి లో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సూచనలు జారీ చేసారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండెన్సికి గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు. సాదా బైనామా, భూభారతి రికార్డులను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సర్ ప్రక్రియలో భాగంగా డిజిటలై జేషన్ నిర్ణీత గడువులోగాపూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దారు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ఖానాపూర్ జూలై 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ గురువారంఖానాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, మాల్ఖానా, ఆయుధాగారం, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతి ఫిర్యాదును సకాలంలో నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూ ర్వకంగా వ్యవహరిస్తూ ప్రజా విశ్వాసాన్ని పెంపొందించేలా విధులు నిర్వహించాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, మత్తు పదార్థాల నిర్మూలన, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, రాత్రి గస్తీని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. బీట్ వ్యవస్థ బలోపేతం చేసి గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచాలని సూచించారు .భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు, చెరువులు, లోతట్టు ప్రాంతాల వద్ద ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు.ఈ తనిఖీలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ రాహుల్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

**12 ఏళ్లగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 30**
సమాజ సేవ, సుస్థిర అభివృద్ధి పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్లాస్ మేట్ నోట్ బుక్ లు, క్రేయాన్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్టేషనరీ కిట్లతో పాటు భోజనం ప్లేట్లను పంపిణీ చేసింది. చుట్టుపక్కల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా అవసరాలకు మద్దతుగా, గత 12 సంవత్సరాలుగా గీతం నిరంతరం నిర్వహిస్తున్న సుదీర్ఘకాల అవుట్-రీచ్ కార్యక్రమంలో ఇది ఒక భాగం. ఈ పంపిణీ కార్యక్రమం, 'వ్యర్థాల నుంచి సంపద' (వెల్త్ ఔట్ అఫ్ వేస్ట్ - వావ్ ) అనే నినాదంతో గీతం చేపడుతున్న సుస్థిరతా ప్రయత్నం. ఈ కార్యక్ర మం ద్వారా, గీతం విద్యార్థులు ఆతిథ్య విభాగం సహకారంతో ప్రాంగణం నుంచి చదివేసిన వార్తాపత్రికలు, పాత రికార్డులు, పుస్తకాలు, ఇతర పునర్వినియోగ కాగితపు సామగ్రిని సేకరిస్తారు. ఈ సామగ్రిని రీసైక్లింగ్ కోసం ఐటీసీ పేపర్ బోర్డ్స్ అండ్ స్పెషాలిటీ పేపర్స్ విభాగానికి అప్పగిస్తారు. ప్రతిఫలంగా, ఐటీసీ క్లాస్ మేట్ విద్యా ఉత్పత్తులను అందిస్తుంది. వీటిని పేద విద్యార్థులకు పంపిణీ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత రెండింటినీ గీతం ప్రోత్సహిస్తోంది. ఈ విద్యా కిట్లను గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్, గీతం పూర్వ విద్యార్థి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనూజ్ తదితరులు పంపిణీ చేయగా, ఇ-క్లబ్ చైర్మన్ మాధవ్ భాస్కర్, ఇ-క్లబ్ సభ్యులు సహకరించారు. విద్యార్థులు నోట్ బుక్ లు, స్టేషనరీ కిట్లను ఎంతో ఉత్సాహంగా స్వీకరించి, చిరునవ్వులతో, హృదయపూర్వక కృతజ్ఞతతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు గీతం, ఐటీసీ అందిస్తున్న నిరంతర మద్దతు, సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంపై శాశ్వత సానుకూల ప్రభావాన్ని సృష్టించే కార్యక్రమాల ద్వారా నాణ్యమైనవిద్య,పర్యావరణ సుస్థిరత, అర్థవం తమైన సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందిం చడానికి గీతం కట్టుబడి ఉందని చెప్పారు.

# వనపర్తి పాలిటెక్నికల్ కళాశాల భవన నిర్మాణాన్ని పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 30.**
అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటంతో వచ్చిన 23 కోట్ల నిధులతో ప్రారంభమైన పాలిటెక్నిక్ భవనాల పనులను పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు.అలాగే రాజభవన పనులు కూడా త్వరగా చేపట్టాలని డిమాండ్ చేసిన అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్.భవన నిధుల మంజూరు కోసం పాటుపడ్డ పాలకులకు ధన్యవాదాలు తెలిపిన అఖిల పక్ష ఐక్యవేదిక..ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ,రాజ భవనం శిథిలావస్థకు చేరిందని గత ప్రభుత్వంలో పోరాటం చేసి అప్పటి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ గారిని కలిసి విన్నవించుకుంటే ఆ సిఫార్సు తో 23 కోట్ల నిధులకు అంగీకారం తెలుపడం తో వచ్చిన నిధులు పనులు జరగకుంటే మళ్లీ పోరాటం చేసి సాధించుకున్న పనులు ఇప్పుడు మొదలయ్యాయి. నిధులు తేవడానికి కష్టపడ్డ ప్రతి నాయకునికి ధన్యవాదాలు తెలుపుతూ, పాలిటెక్నిక్ కళాశాల కొత్త భవనం పై అంతస్తులు, వాటి వెనుక హాస్టల్ బిల్డింగులు పరిశీలించడం జరిగింది. పనులు నాణ్యవంతంగా జరపాలనికాం[ టాక్టర్కువిజ్ఞప్తిచ ేస్తున్నామని - కానీ రాజప్రసాదం పనులు ఇంకా మొదలు కాకపోవ డంతో అది శిథిలావస్థలో ఉన్నదనీ, కనుక వెంటనే వాటి పనులు మొదలు పెట్టాలని స్థానిక కలెక్టర్ గారికి, ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేస్తున్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ బీఎస్పీ నాయకులు మైబూస్ లోక్సత్తా నాయకులు రాజ్ కుమార్ బిజెపి నాయకులు రవి, రామస్వామి, శివకుమార్, చంద్రశేఖర్, సూర్య నాయక్, జయరాములు తదితరులు పాల్గొన్నారు..



# వర్షంలో సైతం ఘనంగా పల్లకి సేవ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 30 :**
ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షంలో సైతం వేల్పూర్ శ్రీ గోవింద గిరి స్వామి దివ్య యోగాశ్రమంలో గురువారం కమిటీ సభ్యులు, శిష్యులు ఘనంగా పల్లకి సేవను నిర్వహించారు. ఆనందోత్సాహాలతో భజన పాటలు పాడి నృత్యాలు చేశారు. ఆశ్రమ ప్రాంగణంలోని ఆలయాలు, ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. తారక నామమే మధురమని ఆ స్మరణే ముక్తికి మార్గము అంటూ భజన పాటలు పాడుతూ సుమంగళి మహిళలు పల్లకి ముందు మంగళ హారతులతో పల్లకి సేవలో తరించారు. ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర స్వామి మాట్లాడుతూ సప్తభజన, గురు పౌర్ణమి వేడుకల విజయవంతానికి కృషి చేసిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ మీ సహకారం మరువురానిదని అన్నారు.ఈ పల్లకి సేవలో కమిటీ సభ్యులు కూశన్న గారి నరసయ్య, ఇరుపాజి దామోదర్ గౌడ్, నోముల గంగారెడ్డి, గడ్డం మల్లేష్, సాయిరాం బాల్రాజ్, కుంట సువర్ణ, దమ్మాయి లక్ష్మీ, కొరెం నర్సాగౌడ్, తబలా వాద్య కళాకారుడు సాగర్, గోవింద గిరి స్వామి శిష్య బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 30**
భూసేకరణ పురోగతి, అవాంతరాల పై సమీక్షిం చడానికి గురువారం ఇరిగేషన్ ఇంజనీర్లు, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ అధికారితో కలెక్టర్ తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు .గణప సముద్రం, జంగమాయపల్లి, బుద్దారం, దావాజిపల్లి ఇరిగేషన్ కెనాల్ భూసేకరణ పనులపై ఇంజనీరింగ్ అధికారులు, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూసేకరణలో అవాంతరాలు ఏమున్నాయని అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ చేయాల్సిన ప్రాంతాన్ని సర్వే చేసి సాధ్యమైనంత వరకు త్వరగా అవార్డు పాస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంగనేనిపల్లి, దావాజిపల్లి రైతులతో మాట్లాడి ఒప్పించాలని సూచించారు. జిల్లాలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన భూసేకరణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టీ వేగవంతం చేయాలని సూచించారు. ఇరిగేషన్ ఎస్. ఈ చంద్రశేఖర్, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ ఎన్. తిరుపతయ్య, సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మీ, ఇరిగేషన్ డి. ఈ, ఎ. ఈ లు తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో అండగా రాష్ట్ర ఫ్లెక్సీ మిత్రుల సంఘం.

**- రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూ.2.06 లక్షల ఆర్థిక సాయం అందజేత.**




**మణుగూరు:జూలై 30(మీడియా టుడే):**
ఇటీవల కరెంట్‌షాక్ ప్రమాదానికి గురై ప్రాణా పాయం నుంచి బయ టపడిన ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన మణుగూరు బయ్యారం ఫ్లెక్సీ మిత్రుడు సంతోష్‌ను రాష్ట్ర కమిటీ సభ్యులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రాష్ట్ర కమిటీ తరఫున రూ. 2,06,600 చెక్కును సంతోష్ స్వగ్రామంలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రమాదం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయం అందించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఆర్థిక సాయం ప్రమాదం వల్ల జరిగిన నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయకపోయినా, తోటి వృత్తి మిత్రుడికి అండగా నిలిచామనే సంతృప్తి ఉందన్నారు. ఇలాంటి సందర్భాల్లో పరస్పర సహకారం, ఐక్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సహాయ కార్యదర్శి వాసు, కోశాధికారి ఖదీర్, అసోసియేట్ సభ్యుడు బండ కుమార్‌తో పాటు మణుగూరు యూనియన్ నాయకులు కొలిపాక ప్రభాకర్, పులిపాటి భద్రం, రాపర్తి రవి, హనుమంతు శ్రీనివాస్, మహేష్, పులిపాటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 30**

ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిం దని అదనపు కలెక్టర్‌భు జంగరావు తెలిపారు.వర్షాల వల్ల జిల్లాలో నెలకొని ఉన్న పరిస్థితులను కంట్రోల్ రూమ్ ద్వారా సమీక్షించడం జరుగుతుందని అన్నారు.భారీ వర్ష సూచనల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటిపరిస్థితి తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధంగా ఉండాలని క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్లఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడినట్లు సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలనికంట్రోల్ రూమ్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదనితెలిపారు. జిల్లా యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నామని అన్నారు.వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే,కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## గ్రామ సభలో త్రాగునీరు విద్యుత్ సమస్యపై చర్చ



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (జూలై 30):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం వీరంరాజు పల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ పి మనోహర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ లో గ్రామంలో విద్యుత్ త్రాగునీరు సమస్యపై బల్మూరు కాంగ్రెస్ పార్టీ ఏసి సెల్ అధ్యక్షులు ఎం. వెంకటయ్య సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ గ్రామస్తుల వార్డు సభ్యుల సహకారం ఎంతో అవసరం అని అన్నారు. ఇట్టి గ్రామసభలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు లాలయ్య, సుధాకర్, రామకృష్ణ, తిరుపతయ్య, డి మల్లయ్య, ఎం లోకేష్, ఏం భాను, పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్, విఆర్ఓ రాములు, పనిచేస్తున్న రామ్, స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన మేడం, తదితరులు పాల్గొన్నారు

## పినపాక ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీఓ సంకీర్త్



**పినపాక జూలై 30 (మీడియా టుడే )**
పినపాక మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఎంపీడీఓ సంకీర్త్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న భోజనం, పారిశు ధ్యం, తాగునీటి సౌకర్యం, వసతి, హాజరు రికార్డులను పరిశీలిం చారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని హాస్టల్ వార్డెన్ గుంటుపల్లి సతీష్ కు సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన సేవలు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు. హాస్టల్ నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అలివేలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి: కౌన్సిలర్ ఓంప్రకాష్ గౌడ్

కోస్గి మీడియా టుడే జూలై 30:

కోస్గి మున్సిపల్ 5 వ వార్డు మాసాయిపల్లి గ్రామ ప్రజలకు హైదరాబాద్ బాచుపల్లిలోని మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక కౌన్సిలర్ బస్వపురం ఓంప్రకాష్ గౌడ్ తెలిపారు. గ్రామం నుంచి ఉదయం 9 గంటలకు ప్రత్యేక బస్సు బయలుదేరుతుందని, అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఎక్స్‌రేలు, రక్త పరీక్షలు, మందులు, భోజనం, శస్త్రచికిత్సలు నిర్వహించి, చికిత్స పూర్తయిన అనంతరం ప్రత్యేక బస్సులో తిరిగి గ్రామానికి చేర్చుతారని తెలిపారు. వైద్యం కోసం వచ్చే వారు ఆధార్ కార్డు, పాత వైద్య నివేదికలు (ఉన్నట్లయితే), ఒక దుప్పటి, వాటర్ బాటిల్ వెంట తీసుకురావాలని సూచించారు. చికిత్సలో భాగంగా అవసరమైన రోగులు మూడు రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి రావచ్చని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య ప్రయోజనాలను పొందాలని కౌన్సిలర్ బస్వపురం ఓంప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# 'జలసిరి'ని విజయవంతం చేయాలి

### భూగర్భ జలాల పెంపే లక్ష్యం: ఎంపీడీఓ సంకీర్త్



**పినపాక జూలై 30(మీడియా టుడే )**

వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక 'జలసిరి' కార్యక్రమం లక్ష్యమని ఎంపీడీఓ సంకీర్త్ అన్నారు. గురువారం పినపాక మండ లంలో 11 గ్రామపంచాయతీలలో నిర్వహిం చిన గ్రామసభలో సర్పంచులు అవగాహన కల్పించారు. సీతంపేట గ్రామ సభలో ఎంపీడీవో మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, పంటకుంటలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ పనులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందన్నారు .గ్రామాల్లో ంచాయతీ, అంగన్‌వాడీ, మహిళా సంఘాల భవనాల నిర్మాణంతో పాటు రైతుల వ్యక్తిగత ఆస్తుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తోగ్గూడెం గ్రామపంచాయతీలో పరిధిలోని ప్రతి గ్రామంలో త్వరలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని స్థానిక సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు గ్రామపం చాయతీలో సర్పంచులు మాట్లాడుతూ పంచాయతీ లను ఆదర్శ పంచాయతీగాతీర్చిదిద్దేందుకుఅధికారులు,ప్రజాప్రతినిధుల ం, మహిళా సంఘాలు, రైతులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు సెక్రటరీలు, వివిధ శాఖల లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షాలు కురుస్తున్నందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 30**

ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎడతెరిపి లేని వర్షాలుకురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప బయటకు రావద్దని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచించారు. భారీ వర్షాలు కురుస్తుందున వల్ల ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు, కాలువలు వద్దకు యువత, పిల్లలు ,ఎవరు కూడ వెళ్లవద్దన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు, కాలువల దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. అలాగే విద్యుత్ పరికరాలను మరియు విద్యుత్ , స్థంబాలకుదూరంగా ఉండాలి.విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలంచడానికి పోలీసు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఎటువంటి సహాయం కావలన్నా డయల్ 100/112 కి లేదా స్థానిక గ్రామ పోలీస్ అధికారులకు ఫోన్ చేయాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు




# భగత్‌సింగ్ నగర్ అభివృద్ధిపై అధికారుల ప్రత్యేక దృష్టి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 30 న్యూస్ :**

మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో పలు అభివృద్ధి పనులపై అధికారులు సుడిగాలి పర్యటన నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాల, కమ్యూనిటీ హాల్, మినీ ఫంక్షన్ షెడ్, నవజ్యోతి మహిళా భవన్, ఓపెన్ జిమ్ తదితర ప్రాంతాలను జోనల్ కమిషనర్ వికాస్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, ఈఈ కార్తీక్, ఏఈ విజయ్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, అవసరమైన మౌలిక వసతులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ, భగత్‌సింగ్ నగర్‌లో విద్య, సామాజిక కార్యక్రమాలు, మహిళా సంక్షేమం, యువతకు క్రీడా సదుపాయాలకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ అలీ, జనార్ధన్ గౌడ్, ఆసిఫ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమంలో భాగంగా

# జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

**మీడియా టుడే, జూలై30/ఆలేరు ఆర్సీ:**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక , రైతు, వ్యవసాయ కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 2026 ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జైల్ భరో ' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.గురువారం పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని " సదస్సు" నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్), మరియు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) సంయుక్తంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆగస్టు 10న దేశవ్యాప్త నిరసనలను చేపట్టాలని నిర్ణయించారని తెలిపారు. ప్రధానంగా కేంద్రంలోని మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా కార్మికుల, కర్షకుల వ్యవసాయ కూలీల జీవనం మీద, వారి హక్కుల మీద దాడి చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం పరిశ్రమ అధిపతులకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచిందని, చట్టాలలో అనేక మార్పులు తెచ్చిందని దీనిని కార్మికులంతా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మికులకు నెలకు రూ.26,000 కనీస వేతనం మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసినారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్పి) అమలు చేయాలని, రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, విత్తన చట్టాన్ని, విద్యుత్తు సవరణ బిల్లును తక్షణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)ను ఎత్తివేసి తీసుకువచ్చిన విబిజి రామ్ జీ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి, రోజువారీ కనీస వేతనంగా రూ.800 చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల లాభాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరంచేసే విధానాలను విరమించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు భూ పంపిణీ జరపాలని, ఇండ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. దేశ




వ్యవసాయాన్ని దెబ్బతీసే విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (ఎఫ్టిఎ)రద్దు చేయాలని, జాతీయ ఆహార భద్రత చట్ట సవరణ కూడా ప్రభుత్వం విరమించుకోవాలనే డిమాండ్ల సాధనకై నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ప్రసాదం విష్ణు, సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి పాల్గొని మాట్లాగ ప్రజా సంఘాల నాయకులు గూడూరు రామ్ రెడ్డి, కలకొండ బాబు, కొట రమేష్, జంగారెడ్డి, జయమ్మ , జనార్దన్ రెడ్డి, శంకర్, స్వామి, ఇస్తారి, దశరత, నర్సింహ, శారద,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, దివ్యాంగులకు చేరువలో పోలింగ్ కేంద్రాలు

### ఓటర్లకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం -ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి

**ములుగు జిల్లా వెంకటాపూర్ జులై30(మీడియా టుడే)**
వృద్ధులు, దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ములుగు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి తెలిపారు.గురువారం వెంకటాపూర్ మండల పరిధిలోని నూతన పోలింగ్ కేంద్రాలను ఈఆర్వో కృష్ణవేణి పరిశీలించారు.ఈ సందర్భంగా సుబ్బక్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ నెం. 5/ఏకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించారు.ప్రస్తుతం ఉన్నా పోలింగ్ స్టేషన్ నెం. 4లో ఉన్న 1,391 మంది ఓటర్లలో 50 మందిని, పోలింగ్ స్టేషన్ నెం. 5లో ఉన్న 1,345 మంది ఓటర్లలో 400 మందిని విభజించి సుమారు 450 నుంచి 500 మంది ఓటర్లతో కొత్త పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలు నాలుగు కిలోమీటర్లకు పైగా దూరంలో ఉండటంతో 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన అధికారులు, వారి సౌకర్యార్థం కొత్త కేంద్రాన్ని ప్రతిపాదించినట్లు తెలిపారు.అనంతరం




పేర్కపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెం. 3/ఏ ను ఈఆర్వో సందర్శించారు.ఈ కేంద్రం పరిధిలో బావ్‌సింగ్‌పల్లి గ్రామానికి చెందిన 277 మంది, లక్ష్మీపురం గ్రామానికి చెందిన 150 మంది, పేర్కపల్లి గ్రామానికి చెందిన 300 మంది కలిపి మొత్తం 727 మంది ఓటర్లు ఉండనున్నారు.ఇప్పటి వరకు 1,221 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రం నుంచి వీరిని విభజించినట్లు తెలిపారు.సుబ్బక్కపల్లి, పేర్కపల్లి గ్రామ పంచాయతీల గ్రామసభలు కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు అనుకూలంగా తీర్మానాలు ఆమోదించినట్లు వెల్లడించారు.రానున్న 109-ములుగు శాసనసభ నియోజకవర్గం, 16-మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ప్రతి ఓటరికి చేరువలో ఓటింగ్ సౌకర్యం కల్పించడమే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గిరిబాబు, ఎన్నికల డిటి నితీష్ కుమార్, బి ఎల్ వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాడిగేదె కరెంటు షాక్ తో మృతి



**మీడియా టుడే, జూలై30/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో గురువారం రోజు ఉదయం 5:30గంటలకు నిడిగొండ ఆంజనేయులు బావి వద్ద పాడి గేదె కరెంటు షాక్ తో మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న టంగుటూరు గ్రామ సర్పంచ్ జుకంటి అనిల్, టంగుటూరు లైన్మేన్తనీషా,జిపీఓ జహంగీర్, గోపాల మిత్ర సుధాకర్, స్థానిక ఆలేరు పోలీస్ కానిస్టేబుల్ నవీన్, వడ్డేపల్లి కిషన్ , అహునూరి సాయి, అహునూరి వెంకటయ్యా , కందికొండ శ్రీను, పిట్టల అనిల్ తదితరులు వచ్చి పరామర్శించడం జరిగింది.

## భూపతిపూర్ గ్రామంలో ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి




**ములుగు జిల్లా కన్నాయిగూడెం జులై(మీడియా టుడే)**
కన్నాయిగూడెం మండలంలోని భూపతిపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీఓ కృష్ణవేణి గురువారం పరిశీలించారు.చిట్యాల గ్రామం నుంచి భూపతిపూర్ గ్రామానికి పోలింగ్ కేంద్రాన్ని మార్పు చేసే ప్రతిపాదన సందర్భంగా పోలింగ్ స్టేషన్ పరిస్థితులను పరిశీలించి, పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ర్యాంప్, మరుగుదొడ్లు, భవనం పరిస్థితి తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. భూపతిపూర్ గ్రామ ప్రజలతో మాట్లాడి, పోలింగ్ కేంద్రాన్ని చిట్యాల గ్రామం నుంచి భూపతిపూర్కు మార్చడంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కిషోర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలి

**మెనూ షెడ్యూల్ను తప్పనిసరిగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా కలెక్టరేట్ జులై30(మీడియా టుడే)**
వసతి గృహాలలోని విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని తప్పనిసరిగా మెనూ పాటించాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎస్సీ ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2026--27 విద్యా సంవత్సరానికి అమలు చేయనున్న వారాంత ఆహార మెనూ పోస్టర్ను తన ఛాంబర్లో జిల్లా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రూపొందించిన మెనూ షెడ్యూల్ను తప్పనిసరిగా అమలు చేయాలని, ప్రతిరోజు నిర్ణయించిన ఆహార పదార్థాలనే విద్యార్థులకు అందించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఏ ఎస్ డబ్ల్యూ ఓ సురేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కుమ్మరి సంఘం జిల్లా కో కన్వీనర్ గా బాడిశ రామారావు ఎన్నిక



**కోదాడ, జూలై 30 (మీడియా టుడే)-:** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని కుమ్మరి సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.అనంతరం నూతన జిల్లా అడక్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.జిల్లా అడక్ కమిటీ కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్, కో కన్వీనర్ గా బాడీశ రామారావు లను ఎన్నుకున్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా కో కన్వీనర్ బాడీశ రామారావు మాట్లాడుతూ కుమ్మరి కులస్తులను బీసీ బి, జాబితాల నుండి బీసీ ఏ జాబితాలకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా కుమ్మరి కులస్తుల సమస్యలను రాష్ట్ర నాయకుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని,అంతరించిపోతున్న కుమ్మరవృత్తిని పరిరక్షించేందుకు నా వంతు కృషి చేస్తానని వారన్నారు నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆగష్టు 22,23,24 తేదీలలో గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర 4వ మహాసభలు




**మీడియా టుడే,జూలై 30/ఆలేరు ఆర్సీ:**
ఆగష్టు 22,23,24 తేదీలలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగిచెర్లలో జరిగే గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపిఎస్)రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా గొర్రెల,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.గురువారం గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కమిటీ సమావేశం వెటర్నరీ మీటింగ్ హాలులో జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న మద్దెపురం రాజు మాట్లాడుతూ గొర్రెలు,మేకల పెంపకందారులు తరతరాలుగా వృత్తిని చేసుకుంటూ సమాజానికి బలమైన ఆహారాన్నిస్తూ వీరు మాత్రం సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడి ఉన్నారు.గొర్రెల కాపరులను చైతన్యం చేస్తూ వారి హక్కుల కోసం పోరాడటానికి గత 30 సంవత్సరాలుగా గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపిఎస్) పోరాడి అనేక ఫలితాలను సాధించింది. అందులో భాగంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలో గొర్ల కాపరులను ఐక్యం చేసి రోడ్ల పైన జీవాలను తెప్పించి రాస్తారోకో చేసి భూస్వాములను పెత్తందారులను ఎదిరించి గొర్రెల,మేకలకు ఉచితంగా మేత మేపుకునే విధంగా జీవోను తీసుకొచ్చిందనీ అన్నారు.దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని నాటి ఉమ్మడి రాష్ట్రంలోనూ నేటి తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక ఉద్యమాలు నడుపుతుంది. జీవాలకు మందులు,పశువుల డాక్టర్లను,మేత భూములను, తుమ్మ చెట్లపై హక్కులను, ప్రమాద వశాత్తు చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియో,సబ్సిడీ రుణాలు సాధించాము. భవిష్యత్తులో అనేక ఉద్యమాలు చేసి సాధించాల్సిన అవసరం ఉంది. దానికోసం గొర్రెల కాపర్లు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో నగదు బదిలీతో గొర్రెల పంపిణీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్నా అమలు చేయడం లేదు.ఈ ప్రభుత్వం వెంటనే అమలు చేయకపోతే జీఎంపిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నేపథ్యంలోనే జీఎంపిఎస్ రాష్ట్ర 4వ మహాసభలు ఆగష్టు 22,23,24తేదీలలోచెంగిచెర్లలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలో గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు రూపొందిస్తామని తెలిపారు.ఈ మహాసభలకు గొల్ల,కురుమలు, విద్యావంతులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మ,ప్రధాన కార్యదర్శి దయ్యాల నర్సిహ్మ, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,జోగు శ్రీనివాస్,సోషల్ మీడియా బాధ్యులు క్యాసాని నవీన్,జిల్లా కమిటీ సభ్యులు నారి వెంకటేష్,బీమనబోయిన బాలరాజు,బుగ్గ చంద్రమౌళి, గునమోని అయిలయ్య,పాక జహంగీర్, యెల్లంల వెంకటేష్, దేవునూరి బాలయ్య,గజ్జి పాండు, రామ్మల్లయ్య పాల్గొన్నారు.

# మానవత్వమే పరమార్థం కీ.శే. చల్లగురుగుల కిషోర్ జ్ఞాపకార్థం

**పెద్ది లక్ష్మయ్య కుటుంబానికి ఆపన్నహస్తం**

**శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన డా. చలపతి గారు**

**ములుగు జిల్లా ఏటూరునాగారం (రోహీర్ గ్రామం)జులై30(మీడియా టుడే)**
ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం.తోటి మనిషి కష్టాన్ని చూసి స్పందించే హృదయమే భగవంతుని నివాసం.అనే ఉదాత్తమైన భావనతో రోహీర్ గ్రామంలో ఒక మంచి సేవా కార్యక్రమం జరిగింది.చల్లగురుగుల మల్లికాంబ - నర్సయ్య మెమోరియల్ ఫౌండేషన్ సౌజన్యంతో, కీర్తిశేషులు చల్లగురుగుల కిషోర్ (గణపతి) జ్ఞాపకార్థం... రోహీర్ పాఠశాల మాజీ గురువర్యులు డాక్టర్ చల్లగురుగుల దళపతి చలపతి గారు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఇటీవల మరణించిన పెద్ది లక్ష్మయ్య గారి ఆత్మ శాంతికి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరణం మనిషి శరీరాన్ని మాత్రమే దూరం చేస్తుంది, కానీ వారు చేసిన మంచి పనులు మరియు వారి జ్ఞాపకార్థం మనం చేసే సమాజ సేవ వారిని ఎప్పటికీ మన మధ్య సజీవంగా ఉంచుతాయి అని పేర్కొన్నారు. శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబానికి చిన్న సహాయంగా 25 కేజీల బియ్యం బస్తాతో పాటు నిత్యావసరాల కోసం ?1,116/- నగదును అందజేశారు.కేవలం మాటలతో సానుభూతి తెలపడం కంటే, కష్ట కాలంలో ఉన్న ఒక కుటుంబానికి చేతనైన సహాయం చేసి చేదోడుగా నిలబడటమే అత్యున్నతమైన సంస్కారం అని నిరూపిస్తూ ఫౌండేషన్ చేసిన ఈ సహాయం అందరికీ ఆదర్శనీయంగా నిలిచింది.ఈ మానవతా కార్యక్రమంలో గ్రామ పెద్ద అల్లంల పోల్ రాజు యాదవ్, మాజీ ఉప సర్పంచ్ అల్లంల చంటి యాదవ్, 1వ వార్డు మెంబర్ కొయ్యల కృష్ణ, మండపు లక్ష్మీనారాయణ, మండపు అంకుమల్లు, కృష్ణ, సాయబోయిన రాజు యాదవ్,



అనుము చిన్న బాబు, ఇండ్ల రాజేష్, మరియు పెద్ది లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని బాధితులకు ధైర్యాన్ని చెప్పారు. విపత్కర పరిస్థితి లో ఉన్నవారికి అండగా నిలిచిన ఫౌండేషన్ సభ్యులను, దాతలను గ్రామ ప్రజలు మనస్ఫూర్తిగా అభినందించారు.

# ములుగులో పోటెత్తిన చెరువులు, వాగులు అడ్డుగా ఉన్న తాత్కాలిక రోడ్డును తొలగించిన జీపీ సిబ్బంది

**బండారుపల్లి చెరువుకు తోడైన పంగళ వాగు వరద.. ముంపు ముప్పు నుంచి పంటలను కాపాడిన జేసీబీ ఆపరేషన్**

**సకాలంలో స్పందించిన కౌన్సిలర్ కేసెట్టి నవీన్, జీపీ సిబ్బంది సంతోష్.. ఊపిరి పీల్చుకున్న అన్నదాతలు**



**ములుగు జిల్లా కేంద్రం బండారుపల్లి జులై30(మీడియా టుడే)**
ములుగు జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్థానిక లోకం చెరువు, మంగళవారం మెత్తడి నుంచి వస్తున్న వరద నీరు బండారుపల్లి చెరువు మీదుగా రాళ్లవాగు వైపు పోటెత్తింది.దీనికి తోడు పంగళ వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తూ బండారుపల్లి చెరువులోకి వచ్చి చేరింది.ఈ వాగులు, చెరువుల వరద నీరంతా కలసి నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్దకు చేరుకుని, అక్కడ నుండి రామప్ప చెరువు వైపు వేగంగా దూసుకుపోతోంది.అయితే, బ్రిడ్జి పనుల ప్రారంభ సమయంలో తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు మరియు మరమ్మతులు ఈ భారీ వరద ప్రవాహానికి అడ్డుగా మారాయి.దీంతో వరద నీరు ముందుకు సాగక వెనక్కి తన్ని, పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల్లోకి ఒక్కసారిగా ముంచెత్తింది.పంట పొలాలు మొత్తం నీట మునిగిపోయే ప్రమాదం ఏర్పడటాన్ని స్థానిక రైతులు మురహరి, మహేష్,రాము పొడాలా కిషోర్, గమనించి తీవ్ర ఆందోళనకు గురయ్యారు.వెంటనే ఈ విషయాన్ని రైతులు స్థానిక వార్డు కౌన్సిలర్ కేసెట్టి నవీన్ గారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధిగా ఆయన అత్యంత వేగంగా స్పందించి, గ్రామపంచాయతీ అధికారుల సహకారంతో రంగంలోకి దిగారు. కౌన్సిలర్ కేసెట్టి నవీన్ చొరవతో గ్రామపంచాయతీ (జీపీ) సిబ్బంది సంతోష్ ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన జేసీబీ (జీజదీ) యంత్రాన్ని రప్పించి, ప్రవాహానికి అడ్డుగా ఉన్న తాత్కాలిక రోడ్డు మట్టిని పూర్తిగా తొలగించారు.ఈ మట్టి తొలగింపు కార్యక్రమంలో రైతులు మురహరి, మహేష్, రాము,పొడాలా కిషోర్, స్వయంగా పాల్గొని సిబ్బందికి సహకరించారు. మట్టిని తొలగించడంతో వరద నీరంతా సజావుగా ప్రవహిస్తూ పంట పొలాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముంపు తప్పింది. సమయానుకూలంగా స్పందించి తమ పంటలను కాపాడిన స్థానిక కౌన్సిలర్ కేసెట్టి నవీన్, జీపీ సిబ్బంది సంతోష్లను రైతులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున అభినందిస్తున్నారు

# సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**సూర్యాపేట జిల్లా / హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 30.**
లిఫ్టుల రక్షణ రైతు బాధ్యత.. దొంగతనాలకు చెక్ పెడదాం హాజరైన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డివ్యవసాయానికి ప్రాణాధారమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్వహణ, భద్రతతో పాటు ట్రాన్స్ఫార్మర్లు, మోటార్ల దొంగతనాల నివారణే ధ్యేయంగా సూర్యాపేట జిల్లా పోలీసు యంత్రాంగం ముందడుగు వేసింది. హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని రైతులు, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ అధికారులతో కలిసి హుజూర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతు కమిటీలు వేసి పర్యవేక్షించాలి. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్లలో ట్రాన్స్ఫార్మర్లు, మోటార్లు, వైర్లు, ఆయిల్ దొంగతనానికి గురైతే చివరకు తీవ్రంగా నష్టపోయేది రైతాంగ మేనని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవేదన వ్యక్తం చేశారు. దొంగతనాలు జరిగాక పోలీసులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి నిందితులను పట్టుకొని సొత్తు రికవరీ చేస్తున్నారని, అయితే దొంగతనాలు జరగకుండా ముందస్తుగా అడ్డుకోవడమే ముఖ్యమని స్పష్టం చేశారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి లిఫ్ట్ పరిధిలో రైతులు సహకార సొసైటీలు, కమిటీలుగా ఏర్పడి నిరంతరం పర్యవేక్షించుకోవాలని సూచించారు. రైతుల కమిటీల ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం, ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. లిఫ్టుల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశమున్నందున, రైతులు నీటిని ఆదా చేస్తూ తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు .రైతులకు పోలీసుల అండ.. పెట్రోలింగ్ ముమ్మరం: ఎస్పీ నరసింహ దేశానికి వెన్నుముక అయిన రైతన్నలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న లిఫ్ట్ పథకాలనే లక్ష్యంగా చేసుకుని దొంగలు వైర్లు, ఆయిల్, ట్రాన్స్ఫార్మర్లు ఎత్తుకెళ్తున్నారని తెలిపారు. రైతుల మధ్య ఐకమత్యం, సామాజిక బాధ్యత పెరిగినప్పుడే దొంగతనాలకు చెక్ పెట్టవచ్చన్నారు. పోలీసు శాఖ తరఫున లిఫ్టుల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసి, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. దొంగతనాల నిర్మూలనలో రైతులు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. లిఫ్టులను సొంత ఆస్తిగా భావించాలి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్లను రైతులు తమ సొంత ఆస్తిగా భావించి రక్షించుకోవాలని కోరారు. లిఫ్టులలో దొంగతనాలు జరిగితే సాగునీరు అందక రైతులే



నష్టపోతారని అన్నారు.వ్యవసాయ రంగానికి నిరంతర నీరందించేందుకు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుక్షణం కృషి చేస్తున్నారని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం, దొంగతనాల నివారణే ధ్యేయంగా ఇన్ని శాఖలను ఒకే వేదికపైకి తెచ్చి భారీ అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని, ఎస్పీ నరసింహను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సూర్యనారాయణ, ఇరిగేషన్ సిఇ నాగభూషణం, విద్యుత్ డిఇ రామ్మోహన్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులు, హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, రెండు నియోజకవర్గాల పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళిక తోనే ప్రభుత్వ కొలువు సాధ్యం

**అవకాశాలను విజయాలుగా మలుచుకోవాలి. కే నరసింహ ఎస్పీ**



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జులై 30.**
ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది ప్రతి ఒక్కరి కల అని, అందులోనూ సమాజ భద్రతలో భాగస్వామ్యమయ్యే పోలీస్ ఉద్యోగం అత్యంత బాధ్యతాయుతమైనదని, సమాజానికి సేవ చేయడానికి పోలీసు ఉద్యోగం మంచి వారధి అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. ప్రభుత్వం పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందని, త్వరలోనే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉద్యోగాలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సమగ్రమైన అవగాహన, పక్కా ప్రణాళికతో సాధన చేస్తే ప్రభుత్వ ఉద్యోగం సులువుగా సాధించవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని, లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. అవకాశాలను విజాయాలుగా మలచుకోవాలి అన్నారు. అర్హులైన అభ్యర్థుల కోసం జిల్లా యంత్రాంగం సహకారంతో, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే ముందస్తు ఉచిత శిక్షణ అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.నిరుద్యోగ యువత సమయాన్ని వృథా చేయకుండా ఉద్యోగ సాధనకు సిద్ధం కావాలని, ప్రామాణికమైన పుస్తకాలను ఎంచుకోవాలని ఎస్పీ సూచించారు. సబ్జెక్టు పై పట్టు సాధించేందుకు అవసరమైన శిక్షణ తీసుకోవాలని కోరారు. పోలీస్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న యువతీ యువకులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ఆయన ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తాం అని ఎవరైనా చెపితే ఎలాంటి వారి మాటలు నమ్మి ఎవ్వరికీ డబ్బులు ఇవ్వవద్దని కోరారు.

# చిన్నంబావి సంతలో ట్రాఫిక్‌కుఅంతరాయం లేకుండా పర్యవేక్షణ చేస్తున్న ఎస్సై రామన్ గౌడ్



**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 30:** చిన్నంబావి మండల కేంద్రంలో వారాంతపు సంత సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మండల ఎస్సై రామన్ గౌడ్ పోలీసు సిబ్బందితో కలిసి ప్రత్యేకంగా పర్యవేక్షించారు. సంత ప్రాంతంలో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.రహదారులపై ట్రాఫిక్ సజావుగా కొనసాగేలా వాహనాలను నియంత్రించడంతో పాటు, సంతకు వచ్చిన ప్రజలు రోడ్లపై గుంపులుగా నిలవకుండా సూచనలు చేశారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, పోలీసులకు సహకరించాలని ఎస్సై రామన్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే దొంగతనాలు. డ్రగ్స్. మహిళలపై అరాచకాలు డ్రంక్ అండ్ డ్రైవ్ వివిధ వాటిపై సూచనలు సలహాలు చేశారు.

# చదువుకున్న పాఠశాలకు సౌండ్ బాక్స్ అందించిన పూర్వ విద్యార్థిని.




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 30):**
నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో గల శారద ఉన్నత పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థిని సాయి వినేత చదువుకున్న పాఠశాలకు పుట్టినరోజు కానుకగా 13 వేల రూపాయలు విలువగల సౌండ్ బాక్స్ అందజేశారు.సాయి వినీత తండ్రి రాధాకృష్ణ సేవా స్ఫూర్తితో ప్రతి పుట్టినరోజున సేవా కార్యక్రమాలు చేస్తున్న కుమార్తెలు గతంలో ప్రకృతి విపత్తుల సహాయ నిధికి 2,000 డాలర్లు (సుమారు రూ.2 లక్షలు) విరాళం అందజేసినట్లు తెలిపారు.సాయి వినీత సేవా కార్యక్రమాన్ని శారదా పాఠశాల యాజమాన్యం అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని ఇస్తాయని పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కారాగారాన్ని సందర్శించిన "జిల్లా న్యాయ సేవా సంస్థ" కార్యదర్శి




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి పి. దేవి మానస జిల్లా కారాగారాన్ని సందర్శించి జైలు పరిసరాలు, ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అండర్ ట్రయల్ ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అర్హులైన పేద అండర్ ట్రయల్ ఖైదీలు తప్పనిసరిగా జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ప్రతి అర్హుడికి రాజ్యాంగబద్ధంగా ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందని, న్యాయవాది నియామకం, న్యాయ సలహా తదితర సేవలు డీఎల్ఎస్ఏ ద్వారా ఉచితంగా అందించబడుతున్నాయని వివరించారు. ఖైదీల హక్కుల పరిరక్షణతో పాటు, న్యాయం అందరికీ చేరువ చేయడమే న్యాయ సేవా సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు.జిల్లా కారాగార సూపరింటెండెంట్ శ్రీధర్ జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేతన్నల సంక్షేమం, వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యం

**జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్ వ్యవసాయ చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రగుడు జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రులు- ఐడీఓసీలో వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఆర్డీ పాస్ బుక్ ల పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 30**
1సిరిసిల్ల నేతన్నల సంక్షేమం, వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద రూ.3 కోట్ల 22 లక్షలతో జంక్షన్ అభివృద్ధి సుందరీకరణ , మోడల్ బస్ షెల్టర్ల నిర్మాణ పనులను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు త్రిఫ్ట్ ఫండ్ పథకానికి సంబంధించిన ఆర్డీ పాస్‌బుక్‌లు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. సిరిసిల్ల అంటే చేనేతకు ప్రతీక అని, నేతన్నల కష్టానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. గత రెండేళ్లలోనే చేనేత రంగానికి రూ.1,360 కోట్లకు పైగా అందించామని తెలిపారు. నేతన్నలకు ఏడాది పొడవునా పని కల్పించడంతో పాటు భద్రత, భీమా, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు ప్రభుత్వం అధిక ధర చెల్లించాల్సి వచ్చినా నాణ్యమైన చీరలనే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. యార్న్ డిపో ఏర్పాటుతో చేనేత సహకార సంఘాలకు మరింత ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. నేతన్నల సమస్యలను ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చుతోందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు సిరిసిల్ల ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని, నేతన్నల సంక్షేమం కోసం మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు.

**నాణ్యమైన చీరల ఉత్పత్తి..**

సిరిసిల్లలో నాణ్యమైన ఇందిరా మహిళా శక్తి చీరలు తయారవుతున్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు పని కల్పిస్తూ నాణ్యమైన చీరలు మహిళలకు అందిస్తుందని తెలిపారు. సిరిసిల్ల నేతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నేతన్న.. గీతన్న వేరు కాదని, జిల్లా నేతగా నేతన్న ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సిరిసిల్ల మోడల్ చీర మహిళలకు అందుబాటు ధరలో ఒకటి తయారు చేసి.. జీ ఐ ట్యాగ్ వచ్చేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వస్త్ర పరిశ్రమలో పేరుకుపోయిన బకాయిలను దశలవారీగా విడుదల చేసి నేతన్నల్లో విశ్వాసాన్ని పెంచిందన్నారు. 2024--25 సంవత్సరానికి 6.80 కోట్ల మీటర్ల చీరల ఉత్పత్తికి ఆర్డర్లు ఇవ్వడం ద్వారా వేలాది మంది నేతన్నలకు ఎనిమిది నెలలపాటు ఉపాధి కల్పించామని తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 3 కోట్ల మీటర్ల చీరల తయారీకి ఆర్డర్లు అందించామని, ఇప్పటికే దాదాపు కోటి మీటర్ల చీరల ఉత్పత్తి పూర్తైందని తెలిపారు. మరో మూడు కోట్లకు పైగా మీటర్ల చీరల ఉత్పత్తికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నేతన్నలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 62 కోట్ల రూపాయల బిల్లులు చెల్లించామని వెల్లడించారు. నేతన్నల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్న ఆది శ్రీనివాస్, 25 హెచ్‌పీ పవర్‌లూమ్‌లకు రూ.2 విద్యుత్ సబ్సిడీ అమలులోకి తీసుకురావడం ద్వారా పరిశ్రమకు ఊతమిచ్చిందన్నారు రూ.50 కోట్లతో వేములవాడ లో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేశామని తెలిపారు. కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు కోసం కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నేతన్నల వృత్తి గౌరవాన్ని చాటిచెప్పేలా సిరిసిల్ల కలెక్టరేట్ సర్కిల్ వద్ద రూ.3 కోట్లతో వస్త్రం తయారీ దశల విధానాన్ని ప్రతిబింబించే ప్రత్యేక నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రగుడు బై పాస్ జంక్షన్ సుందరీకరణ పనులు నేతన్న వృత్తి గుర్తుకు వచ్చేలా తీర్చిదిద్దామని తెలిపారు. వారిపై గౌరవం, ప్రేమతో వీటిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

**మహిళలు పండగలు, కార్యక్రమాలకు కట్టుకుంటున్నారు..**

**: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వేములవాడ కు వచ్చే భక్తులు, పర్యాటకులు సేదతీరేలా.. పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచేలా గుడి చెరువు బండ్ పార్క్ పనులను పూర్తి చేసి.. ప్రారంభించామని తెలిపారు. రగుడు బై పాస్ జంక్షన్ సుందరీకరణ పనులు, రోడ్డు విస్తరణ, రోడ్డు భద్రత చర్యలు తీసుకున్నామని, వస్త్రం తయారీలో వివిధ దశలను తెలుసుకునేలా విగ్రహాలను ఏర్పాటు అయ్యాయని తెలిపారు. గత ఏడాది జిల్లాలో ఇందిరా మహిళా శక్తి చీరలు చాలా నాణ్యతతో తయారు చేశారని గుర్తు చేశారు. వాటిని మహిళలు పండగలు, ఇతర కార్యక్రమాలకు కట్టుకుంటున్నారని వివరించారు రాష్ట్ర ప్రభుత్వం మరో సారి కూడా ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎస్పీ మహేష్ బి గితే, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ నియామకాల్లో 317 జీవోను వెంటనే రద్దు చేసి స్థానిక యువతకు న్యాయం చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు బీజేవైఎం జిల్లా కమిటీ వినతిపత్రం అందచేత**

**మీడియా టుడే, జూలై30/ఆలేరు ఆర్సీ:**
?జీవో 317 వల్ల ఉద్యోగాలు కోల్పోతున్న స్థానిక నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగ యువతకు 317 జీవో శాపంగా మారిందని, పోలీస్ నియామకాలు మరియు ఇతర ఉద్యోగ ఉద్యోగోన్నతులలో స్థానిక అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కి బీజేవైఎం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది.?ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల యువత ఏళ్ల తరబడి పోలీస్ ఉద్యోగాల కోసం రాత్రింబవళ్లు కష్టపడి చదువుకుంటున్నారని తెలిపారు. అయితే గతంలో తీసుకొచ్చిన వివాదాస్పద జీవో 317 నిబంధనల వల్ల స్థానికత ప్రాతిపదిక దెబ్బతిని,సీనియార్టీ పేరుతో జిల్లా కేటాయింపులు జరగడం వల్ల అర్హులైన స్థానిక యువకులు తమ సొంత జిల్లాలోనే ఉద్యోగ అవకాశాలు కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.?ప్రస్తుతం జరుగుతున్న తాజా పోలీస్ నియామకాల్లో కూడా ఈ 317 జీవో ప్రభావం వల్ల అనేకమంది స్థానిక నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు, ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.



**బీజేవైఎం ముఖ్య డిమాండ్లు:**

?జీవో 317 రద్దు: స్థానికతకు విఘాతం కలిగిస్తున్న 317 జీవోను తక్షణమే రద్దు చేయాలి.?స్థానికులకే ప్రాధాన్యత: పోలీస్ మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో స్థానిక అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.?బాధిత యువతకు న్యాయం: జిల్లా కేటాయింపుల వల్ల నష్టపోయిన అర్హులైన యువతకు తగిన న్యాయం అందించాలి.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో 317 పై పునరాలోచన చేసి రద్దు చేయకపోతే, స్థానిక నిరుద్యోగ యువత తరపున భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) జిల్లా నాయకులు సుదగాని ఉదయ్ కిరణ్, రావుల సంతోష్, బోనగిరి సిద్ధు గౌడ్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "సర్" మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న భాజపా జిల్లా మాజీ అధ్యక్షులు : పాశం భాస్కర్



**మీడియా టుడే వలిగొండ జూలై : 30**
భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన మండల శాఖ కార్యాలయంలో "సర్" మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి శక్తి కేంద్రాల ప్రభారీల, మండల పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ హాజరైనారు. వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణం బలంగా ఉన్నప్పుడే పార్టీ ప్రతిష్టంగా ఎదుగుతుందని అందుకు అనుగుణంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పార్టీ కోసం పనిచేయాలని వారు తెలియజేశారు. శక్తి కేంద్రాల వారిగా సర్ ప్రక్రియను బిఎల్ఏ-2 కలిసి వలిగొండ పట్టణంలో మరియు లోతుకుంట గ్రామంలో పర్యవేక్షించడం జరిగింది. అక్కడ బిఎల్ఓ ద్వారా సర్ ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని అందుకు ఆ పార్టీ బిఎల్ఏ ల సహకారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో "సర్" అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మైసొల్ల రామ నర్సు, జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, కనతాల అశోక్ రెడ్డి,కందుల తానేష, మంద నరసింహ, బందారపు రాములు, రావుల పద్మారెడ్డి, పాక పుల్లయ్య, బొడిగె ఆనంద్, బచ్చు శ్రీనివాస్, మండల పదాధికారులు మందడి రంజిత్ రెడ్డి, లోడే లింగస్వామి గౌడ్, గంగాధర్ దయాకర్, ఎదురుగట్ల వెంకటేశం, శ్రీనివాస్, గోగు మహేష్, వార్డ్ మెంబర్లు దంతూరి అరుణ్, వీరాచారి, బుంగ మట్ల మహేష్, మైసొల్ల చిన్న మత్స్యగిరి, దయ్యాల వెంకటేష్, ఎర్రబోలు జంగయ్య వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర , ఇన్చార్జులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ ఓబిఎల్ఏలతో ప్రత్యేక ఎంటెన్సివ్ రివిజన్

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 30):**
సర్ మండల ప్రవాస్ అభియాన్‌లో భాగంగా బిఎల్ఓ బిఎల్ఏ 2లతో నిర్వహించిన రెండవ రోజు సమావేశంఅ నాగర్ కర్నూలు జిల్లా చ్చంపేట మండలంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమ సమావేశానికి బీజేపీ మండల అధ్యక్షురాలు శ్రీమతి కాట్రావత్ జ్యోతి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కట్ట సుధాకర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా బిఎల్ఏ-2లతో కలిసి మండలంలోని రంగాపూర్, దర్గాతండ, పీఎన్ లక్ష్మాపూర్, చెంచుపలుగు తండా, నడింపల్లి గ్రామాలతో పాటు మొత్తం 8 బూత్‌ల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని తెలిపారు. పార్టీ నియమించిన బిఎల్ఏ-2లు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను పరిశీలించడం, కొత్త ఓటర్ల నమోదుకు సహకరించడం, మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల వివరాలను గుర్తించి సంబంధిత బి ఎల్ ఓ తెలియజేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిష్పాక్షికంగా ,బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఓటరు జాబితా సక్రమంగా ఉండేలా ప్రతి బిఎల్ఏ-2 చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవీందర్ చౌహాన్, బీజేపీ మండల




ఉపాధ్యక్షులు, నడింపల్లి ఉపసర్పంచ్ కాశన్న గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు బోయపల్లి కార్తీక్ రెడ్డి, కాశీ ముదిరాజ్ , సంబంధిత బూత్‌ల బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ-2లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడలో మద్యం అమ్మకాలపై గ్రామసభ కొరడా

**బెల్ట్ షాపుల నిషేధానికి ఏకగ్రీవ తీర్మానం**

**అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు, జరిమానాలు తప్పవు**

**గ్రామ సర్పంచ్ బోసుపల్లి శ్రీవేణి నందకుమార్**

**బెల్ట్ షాపుల నిర్వాహకులకు నోటీసులు జారీ**



**ఇబ్రహీంపట్నం, జూలై 30 (మీడియా టుడే):**

ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధించాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ పంచాయతీ పాలకవర్గం వెల్లడించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోసుపల్లి శ్రీవేణి నందకుమార్ మాట్లాడుతూ, గ్రామంలో మద్యం విక్రయాల వల్ల యువతతో పాటు పలువురు మద్యానికి బానిసలై కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని గ్రామసభలో తీర్మానించినట్లు తెలిపారు. గ్రామంలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు కూడా విధిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి, వెంటనే మద్యం అమ్మకాలను నిలిపివేయాలని ఆదేశించినట్లు చెప్పారు. గ్రామంలో మద్యపాన నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని, యువత మంచి భవిష్యత్తు కోసం ఈ నిర్ణయానికి గ్రామస్థులు పూర్తి మద్దతు ఇవ్వాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

## చిన్నంబావిలో అవేర్నెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై రామన్ గౌడ్




**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 30**

చిన్నంబావి: సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నంబావి ఎస్సై రామన్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తాలో పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కోరారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణకు దోహదపడుతుందని వివరించారు. అనంతరం వారాంతపు సంతలో ట్రాఫిక్‌ను పోలీసు సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు సత్యనారాయణ, మహేశ్వర్, కానిస్టేబుళ్లు రవికుమార్, కమలాకర్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మసాగర్‌కు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

**- రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాయం కృతజ్ఞతలు. - ప్రాజెక్టు పూర్తితో లక్షల ఎకరాలకు సాగునీరు..**

**ఉమ్మడి ఖమ్మం రైతులకు శాశ్వత ప్రయోజనం కలుగుతుందని ఆశాభావం.**



**మణుగూరు:జూలై 30(మీడియా టుడే):**

తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూల తీర్పుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మాణంలో ఉన్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ముందుకు సాగే మార్గం సుగమమైందని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ షెడ్యూల్డ్ ట్రైబ్స్ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ అనుమతుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో న్యాయపరమైన చర్యలు, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం, నీటిపారుదల శాఖ చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగానే ఈ అనుకూల తీర్పు లభించిందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషిని కూడా ఎమ్మెల్యే అభినందించారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు పూర్తయితే 36.37 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఏర్పడటంతో పాటు సుమారు 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు, 282.80 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా పినపాక నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు శాశ్వత సాగునీటి భద్రత లభించి, వ్యవసాయ ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు లభించిన ఈ అనుకూల తీర్పు రాష్ట్ర నీటిపారుదల రంగంలో కీలక మైలురాయిగా నిలవడంతో పాటు రైతుల అభ్యున్నతికి దోహదపడుతుందని అన్నారు.

## భారీ వర్షాలపై అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం

## - కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) జూలై 30, 2026**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా ప్రజలకు భారీ వర్షాలు, వరదల కారణంగా ఏవైనా ఇబ్బందులు కలిగినట్లయితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 9100577132 ను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. 24 గంటల పాటూ కంట్రోల్ రూమ్ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజల నుంచి వచ్చే కాల్స్ స్వీకరిస్తారని వివరించారు. వర్షాలు, వరదల వల్ల ప్రజలు ఎవరికైనా ఇబ్బందులు కలిగినట్లయితే పై కంట్రోల్ రూమ్ నంబరునకు సంప్రదించి సహాయం పొందవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

# చిలుకూరు పోలీస్ స్టేషన్ తనిఖీ



**చిలుకూరు :-జులై 30(మీడియా టుడే )**

- ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం. భౌతిక దాడులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు. మండల పరిధిలో అక్రమ రవాణా పై పటిష్ట నిఘా. ప్రజల వద్దకే పోలీసులు వెళ్లి సేవలు అందిస్తున్నారు. చిలుకూరు పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ సందర్భంగా వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జిల్లాలో పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ చిలుకూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ముందుగా పోలీసు స్టేషన్ సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనంతో స్వాగతం తెలిపినారు, పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసరాలు పరిశీలించి. సిబ్బంది చక్కని యూనిఫామ్, క్రమశిక్షణ, పోలీస్ పరికరాలను పరిశీలించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఎలాంటి సమస్య ఉన్న అధికారుల ద్వారా పరిష్కరించుకావాలని సూచించారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలిపారు. స్టేషన్ అవరణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ నందు రికార్డుల నిర్వహణ ఆన్లైన్ ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించారు. గత మూడు సంవత్సరాలుగా నమోదు అవుతున్న నేరాల తీరుతున్న తనిఖీ చేసి నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి సమీక్షించడం జరిగింది. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారి సమస్యలు విని వారికి భరోసా కల్పించాలని ధైర్యం కల్పించాలని సూచించారు. ప్రాథమిక విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు, ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేసి ప్రజలకు నమ్మకం కలిగించాలని తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల వద్దకే వెళ్లి పోలీస్ సేవలను అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న రికార్డ్స్ ను తనిఖీ చేసినారు. కేసులు పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. మండల పరిధిలో తరచుగా నేరాలకు పాల్పడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పటిష్టంగా ఉంచి బైండోవర్ చేయడం షీట్స్ నమోదు చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించి మండల పరిధిలో ఎక్కువ సీసీ కెమెరాలు పెట్టడానికి ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. సమస్యలపై ఫిర్యాదులు అందుకున్న వెంటనే బాధితుల ఇంటికి వెళ్లి అక్కడినుండే కేసులు నమోదు చేయాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దుం అలీ, స్థానిక ఎస్సై మోహన్, స్టోర్ ఆర్ఎస్ఐ అశోక్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, ఐటి కోర్ కానిస్టేబుల్ సురేందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## కాన్‌రాయ్ స్కూల్ విద్యార్థుల క్రమశిక్షణపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రశంసలు

**ఖమ్మంలో విద్యా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న గవర్నర్ మనోజ్ సిన్హా**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధి వెలుగుమట్లలో ఉన్న కాన్‌రాయ్ స్కూల్‌ను జమ్మూ ఓ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం సందర్శించారు. గవర్నర్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేరళ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బ్యాండ్ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏకశిల గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎం పోడ్‌కాస్ట్ స్టూడియోను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఇన్వెస్టిచర్ సెరిమనీ (విద్యార్థి నాయకత్వ బాధ్యతల ప్రదానోత్సవం)లో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు నాగబత్తిన భాస్కర్, పెసర ప్రభాకర్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ, ప్రతి శనివారం నిర్వహిస్తున్న "నో బ్యాగ్ డే" కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ తనను ఎంతో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తన నాయనమ్మ నామ వరమ్మ పేరు మీద, లాభాపేక్ష లేకుండా చిన్న వయస్సులోనే విద్యాసంస్థను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో శిఖరాలను అధిరోహించాలని, చదువు ప్రాముఖ్యతను గుర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం స్కూల్ ఆవరణలో వేప మొక్కను నాటారు. తదుపరి ఎన్ఎస్‌పీ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయానికి చేరుకుని శివుని అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు ముత్తయ్య--వరమ్మల స్మృతి వనాన్ని



సందర్శించి వారి విగ్రహాలకు నివాళులర్పించారు. వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా నామ ముత్తయ్య--వరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి వారు అందించిన సేవల గురించి నామ సోదరుడు సీతయ్య గవర్నర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ మధు, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, నామ శ్రేయోభిలాషులు, డాక్టర్లు, లాయర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంతో రైతుకు లాభం.. నేలకు జీవం.

**- వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు.**

**- జాతీయ సహజ వ్యవసాయ మిషన్ అవగాహన కార్యక్రమం.**



**మణుగూరు:జూలై 30(మీడియా టుడే):**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మణుగూరు మండలం,కూనవరం గ్రామపంచాయతీలో గురువారం జాతీయ సహజ వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సహజ వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహిస్తూ, తక్కువ వ్యయంతో అధిక నాణ్యత కలిగిన పంటల ఉత్పత్తే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వరి, పత్తి పంటల్లో సహజ, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం,సహజ కీటకనాశకాలు వంటి పద్ధతులను అవలంబించడం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు పంటల నాణ్యత, దిగుబడి మెరుగుపడుతుందని తెలిపారు. సహజ వ్యవసాయం ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని, భూసారాన్ని కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు. రసాయన అవశేషాలు లేని సురక్షితమైన ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు అందించడంలో సహజ వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ సహజ వ్యవసాయ మిషన్‌ను రైతులు సద్వినియోగం చేసుకుని దశలవారీగా సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. రైతుల సందేహాలకు సమాధానాలు ఇస్తూ, సహజ వ్యవసాయంలో అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సహాయ వ్యవసాయ సంచాలకులు తాతారావు,వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి హారిక, ఉద్యానవన శాఖ అధికారి సాయి కృష్ణ, కూనవరం సర్పంచ్ ఎనిక శ్వేత పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ను నియమించాలి

**సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం**

**మీడియా టుడే, జూలై30/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పిహెచ్సికి పర్మనెంట్ డాక్టరును నియమించాలి. భవనం వర్షం వస్తే కురవడం వల్ల కొత్త భవనం నిర్మించి,30 పడకల ఆసుపత్రిగా మార్చాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం)మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పిహెచ్సికి ప్రతిరోజు దాదాపు 50నుండి 100 మంది పేషెంట్లు వస్తున్నారని, కాని కనీస వసతులైన నీరు, మరగుదొడ్లు వినియోగంలో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెగ్యులర్ డాక్టర్ ఇద్దరూ స్టాఫ్ నర్సులు లేకపోవడంతో ప్రతిరోజు రోగులు అనేక ఇబ్బంది పడుతున్నారు. ముగ్గురు రెగ్యులర్ స్టాఫ్ నర్సులకు గాను ఒకే స్టాఫ్ నర్స్ ఉండడంతో రోగులు సిబ్బంది లేకపోవడంతో అత్యవసర సమయంలో క్రిమిసంహారక మందు తాగిన, యాక్సిడెంట్, పాము,తేలు కాటుకు గురైన వారికి ప్రథమ చికిత్స అందక అనేక ఇబ్బంది పడుతున్నారు. గ్రామాలలో ఎఎన్ఎం పోస్టులు కూడ కాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చెయ్యాలని కోరారు. దాదాపు సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం స్లాప్ కింద పెచ్చులు ఊడిపోతున్నాయి ఆరోగ్యకేంద్రానికి వచ్చే ప్రజల తాగునీటీ కోసం వాటర్ ప్లాంటును వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే చొరవచూపి, వర్షం వస్తే భవనం కురవడం ఉన్న పిహెచ్సికి కొత్త భవనం నిర్మించి, డాక్టర్ను పర్మినెంట్గా నియమించాలని, ఇద్దరిని స్టాఫ్ నర్స్ లను నియమించాలని, 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండాలని,నీటి కొరత లేకుండా చూడాలని అన్నారు . ఈ



కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మల్లెల శ్రీశైలం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# దండుమైలారం దీక్షకు బీఎస్పీ సంఘీభావం



**ఇబ్రహీంపట్నం, జూలై 30 (మీడియా టుడే):**

మండల పరిధిలోని దండుమైలారం గ్రామంలో నసాగుతున్న రిలే నిరాహార దీక్షకు ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షుడు గుండె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. గ్రామ కంఠం భూమిని కబ్జా నుంచి విముక్తి చేసి, ఆ భూమిలో పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున ఇంటి స్థలాలు పంపిణీ చేసి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామ కంఠం భూములపై పేదలకు ఉన్న హక్కులను పరిరక్షించాలని, భూములను ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరారు. గ్రామ ప్రజల న్యాయమైన డిమాండ్లకు బీఎస్పీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిత్రం కృష్ణ, అసెంబ్లీ ఇన్‌చార్జి బంగరిళ్ల మహేందర్,యంజల్ ప్రహ్లాద్,చెక్క సతీష్ మహారాజ్,చెరుకూరి కరుణాకర్,గట్టు నరసింహ,గణేష్, కరుణాకర్,శ్రీశైలం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఓటర్ నమోదు లో పాల్గొన్న కాంగ్రెస్ బిఎల్ఎలకు అభినందన



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (మీడియా టుడే) జూలై 30

నిర్మల్ జిల్లాలో సర్ ప్రక్రియ వంద శాతం పూర్తి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ లకు అదిలాబాద్ పార్లమెంటరీ సర్ ఇన్చార్జి ఆరేపల్లి మోహన్ గురువారం అభినందనలు తెలియజేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మారుతి ఇన్ హోటల్లో సర్ ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంటరీ సర్ ఇన్చార్జి ఆరేపల్లి మోహన్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఇప్పటివరకు వంద శాతం సర్ ప్రక్రియ పూర్తయిందని, దీనికి గాను అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ లను అభినందించారు. ఈ ప్రక్రియలో ఏమైనా తప్పులు దొర్లి ఉంటే మరో రెండు రోజుల సమయం ఉందని, జరిగిన తప్పులను సవరించుకుందామని అన్నారు. ఆగస్టు 12 ,13 తేదీలలో డ్రాఫ్ట్ డిక్లరేషన్ ఉంటుందని, దానిలో సరి చేసుకోవాలని, తొలగిపోయిన ఓట్లను తిరిగి నమోదు చేసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీహరి రావు తోబాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల జిల్లా అధ్యక్షుడిగా రామాపురం నాగరాజు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 30)

జోగులాంబ గద్వాల జిల్లా ఉప సర్పంచుల అధ్యక్షుడిగా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామ ఉపసర్పంచ్ నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గద్వాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్ అద్యర్యంలో జిల్లా కేంద్రంలో ఉప సర్పంచ్ ల జిల్లా అధ్యక్షుడునీ ఎన్నుకోవడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్లా కార్తిక్ ఉపాధ్యక్షుడు పురుషోత్తం వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఉప సర్పంచ్ లు నాపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని, దీంతో నాపై బాధ్యత మరింత పెరిగింది అన్నారు ఎవరికైనా సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తెస్తే తీర్చడానికి కృషి చేస్తానని అన్నారు జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు

# అధికారులకు సెలవులు రద్దు

## .. భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 30

మెదక్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు మినహా అధికారులు సెలవులు తీసుకోవద్దని, అందరూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల ఫిర్యాదుల స్వీకరణ కోసం కలెక్టరేట్లో 9391942254 నంబర్తో ప్రత్యేక కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి గూగుల్ మీట్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మండలాల వారీగా వర్షాల పరిస్థితులను తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అత్యవసర రక్షణ చర్యల కోసం రోపులు, డ్రోన్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. చెరువులు, కల్వర్టులు, కుంటల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాల్లో పైకప్పు లీకేజీలు ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న ఇళ్లలో ఎవరూ నివసించకుండా చర్యలు తీసుకోవాలని, దూప్సింగ్ తండా వంటి ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యాధికారులు అందుబాటులో ఉండి పాము కాటు, సీజనల్, అంటువ్యాధుల చికిత్సకు అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వరాల నేపథ్యలో అధికారులు అపమతగా ఉడాలి

## నగరవాసులకు ఇబదులు కలగకుడా చూడాలి

### అరన్ ఎమెలే సూచన..



నిజామాబాదు జులై 30 (మీడియా టుడే పతినిధి):

గత రెడు రోజులుగా కురుసున వరాల నేపథలో అధికారులు అపమతగా ఉడాలని అరన్ ఎమెలే ధన్ పాల్ సూరనారాయణ ఒక పకటనలో తెలిపారు. కారొరేషన్ అధికారులు, సిబది నగరవాసులకు ఇబదులు కలగకుడా చూడాలనారు. పధానగా శానిటేషన్ సిబది ఎపటికపుడు డైనేజీలను శుభ పరచాలనారు. లోతటు పాతాలో నీరు నిడకుడా తగు చరలు తీసుకోవాలని సూచిచారు. మునిపల్ కమిషనర్, ఉనతాధికారులతో పాటు సబధిత విభాగాధిపతులు సిబదితో సమాచార తెలుసుకుటూ ముదుకెళాలని చెపారు. నాలాలు సరిగా లేనిచోట ముపు సమస తలెతకుడా చూడాలని ఆదేశిచారు. గత అనుభవాలను దషిలో పెటుకొని అదరూ అపమతగా ఉడాలని తెలిపారు. నగరలోని పధాన కూడళలో వరపు నీరు చేరి ఇబదులు కలగకుడా చూడాలని అధికారులకు సూచిచారు. అధిక వరపాత నమోదైనపుడు నాలాలు వెటనే శుభ చేయాలనారు. నీరు నిడిన చోట తోడేదుకు భారీ మోటారు అదుబాటులో ఉడేలా చూడాలనారు. అవసరమైతే పతేక బదాని సిదగా ఉచాలనారు.

# ప్రజలు అత్యవసరం ఉంటేనే బయటికి వెళ్లాలి



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 30 : భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని అధికారులు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పూరి గుడిసెలు, కూనా పెంకుల ఇండ్లు, స్లాబ్ ఇల్లు ఉన్న వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినారు, పునరావాస కేంద్రాలుగా పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాలు, గ్రామ సంఘం భవనాలు, కమ్యూనిటీ భవనాలు వాడుకోవాలని తెలిపారు. పునరావాస కేంద్రాలకు తరలించిన ప్రజలకు వంట సామాను, నిత్యావసర వస్తువులను అందే విధంగా రెవెన్యూ సిబ్బందితో సమన్వయం చేయాలని తెలిపారు. చేపల వేటకు నదులు, కాలువలు, చెరువులకు వెళ్లకుండా చూడాలని వాగులు వంకలు వరద ప్రాంతాలలో సెల్ఫీలు రీల్ కొరకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు ఏర్పాటు తీసుకోవాలన్నారు. లోతట్టు కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద వరద తాకిడి ఎక్కువగా ఉంటుంది కావున వాగులు వంతెనలు దాటకూడదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు మరియు కూలీలు విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగలను తాకకూడదు, గొర్రెలు మేకలు, గేదెలు చెట్ల కింద నిల్పవద్దని పిడుగు పడే అవకాశం ఉంటుందని గొర్రెల కాపలాదారులు సాయంత్రం ఐదు గంటలలో గా ఇంటికి రావాలని తెలిపారు. పెద్ద పెద్ద చెట్ల వద్ద హై టెన్షన్ వైర్ల వద్ద వాహనదారులు గాని ప్రజలు కానీ ఉండకూడదని మెరుపులు ఉరుములు ఉన్నప్పుడు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో బయటకు రాకూడదని తెలిపారు. ఇంట్లో విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు రోడ్ల పైన తెగిపడిన చెట్లను వెంటనే తొలగించి రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రతి గ్రామంలో మైక్ ల ద్వారా టామ్ టామ్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సిబ్బంది ట్రైన్ లను సందర్శించి అడ్డంగా ఉన్న చెత్తను వెంటనే తొలగించాలి లోతట్టు ప్రాంతాలను గుర్తించి నీరు నిలవకుండా యంత్రాల ద్వారా నీటిని మళ్ళించాలి ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలి ప్రజలు వర్షాభావ పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వేడి నీరు వేడి ఆహారం తీసుకోవాలని క్లోరినైజేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలని, వాంతులు విరోచనాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాల మూలంగా ముఖ్యంగా మానవ నష్టాన్ని తగ్గించాలని ఆదేశించారు చెరువులు, తూములు అలుగులు, బుంగలపట్ల నీటిపారుదల శాఖ అధికారులు జాగ్రత్తగా ఉండి అవసరమైన చోట ఇసుక బస్తాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మరియు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వర్షాలు భారీగా కురుస్తున్నందున వనమహోత్సవం కార్యక్రమం వేగవంతం చేయాలని ప్రతి గ్రామం వారి లక్ష్యాన్ని పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

# ఆగసు 16, 17, 18 తేదీలో భువనగిరిలో జరిగే సీఐటీయూ రాష కమిటీ సమావేశాలను జయపద చేయడి

## సిఐటియు రాష ఉపాధక్షురాలు ఎస్. రమ



మీడియా టుడే, జూలై30/ఆలేరు ఆరీ:

ఆగసు 16, 17, 18 తేదీలో భువనగిరిలో జరిగే సీఐటీయూ రాష కమిటీ సమావేశాలను జయపద చేయాలని సిఐటియు రాష ఉపాధక్షురాలు ఎస్. రమ కారికులకు పిలుపునిచారు. గురువార రోజున సిఐటియు జిలా కమిటి సమావేశ జిలా అధక్షులు కోమటిరెడి చదారెడి అధక్షతన జరిగిది. ఈ సమావేశానికి ముఖఅతిథిగా హాజరైన రమ మాటాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు అఖిల భారత, రాష నాయకతతో పాటు రాషలోని అని జిలాల పతినిధులు హాజరవుతునారని తెలిపారు. ?కేద, రాష పభుతాలు అవలబిసున కారిక, పజా వతిరేక విధానాలపై ఈ సమావేశాలో సమగగా చరిచి భవిషత్ కారాచరణను రూపొదిసామని వివరిచారు. కేదలోని బిజెపి పభుత 29 కారిక చటాలను రదు చేసి, కారొరేట్ శకులకు అనుకూలగా 4 లేబర్ కోడుగా మారి కారికులను నయా బానిసలుగా మారుసోదని విమరిచారు. రాష పభుత కూడా లేబర్ కోడను బలపరుసూ, ఎనికలకు ముదు ఇచిన హామీలను నిలబెటుకోవడలో విఫలమైదని మడిపడారు. జీవో ఎ.ఎస్.నె. 6 దారా కనీస వేతనాల అమలో జరుగుతున లోపాలను సరిదిది, శాసీయగా వేతనాలను సవరిచి వెటనే అమలు చేయాలని డిమాడ్ చేశారు. ?అగన్వాడీ ఉదోగులకు, ఆశా వరరకు కనీస వేతన 18,000 ఇవాలని , పిఎఫ్ విదను అగన్వాడీ సెటరకే అపగిచాలని కోరారు. గామ పచాయతీ కారికులకు మలీపరస్ విధానాని రదు చేసి బకాయి పడ వేతనాలను వెటనే చెలిచాలని, ఆర్ పి లకు , సీమ్ వరర్ పనిభార తగిచాలని కనీస వేతన అమలు చేయాలని డిమాడ్ చేశారు. భవన నిరాణ కారికులకు సీఎస్ఆర్ హెల్ టెస్ విధాన రదు చేయాలని డిమాడ్ చేశారు. హమాలీ, టాన్పోర్ కారికులకు సక్షేమ బోరులు ఏరాటు చేయాలని, ఆరీసీ విలీన పకియను సతరమే పారభిచాలని మరియు విదుత్ శాఖలో ఆరిఎస్ఎస్ సీమ్ను విరమిచుకోవాలని సష చేశారు. సీఐటీయూ జిలా కారదరి కలూరి మలేశ మాటాడుతూ కేద పభుత తెచిన లేబర్ కోడ్ లు రదు చేయాలని, ఉపాధి హామీ పథకాని ఎతివేసే విబిజి రామ్ జి పథకాని రదు చేయాలని, విదుత్ సవరణ చటాని ఎతివేయాలని డిమాడ్ చేసూ ఆగస్ 10వ తేదీన జరిగే జైల్ బరో కారకమలో కారికులు పెద సఖలో పాలొనాలని పిలుపునిచారు. ?పోరాటాల గడ అయిన భువనగిరిలో జరుగుతున ఈ రాష కమిటీ సమావేశాలలో కారికుల సమసలపై చరిచి భవిషత్ పోరాటాలకు పణాళిక రూపొదిచడ జరుగుతుదని ఈ సమావేశాల విజయవత కోస కారికులు, పజలు తమ వతు ఆరిక, హారిక సహాయ సహకారాలను అదిచాలని విజపి చేశారు. ఈసమావేశలో సీఐటీయూ జిలా కారదరి కలూరి మలేశ, జిలా ఉపాధక్షులు దాసరి పాడు, కోశాధికారి యడి పాషా, జిలా ఆఫీస్ బేరర్ మాయ కష, తురపలి సురేదర్, సిలివేరు రామకుమారి, పైళ గణపతి రెడి, పొట యాదమ, నకిరేకటి రాము, జిలా కమిటి సభులు గధమల మాతయ, పోతరాజు జహగీర్, చిమకడ శీరాములు, తూటి వెకటేష్, అప సురేదర్, తదితరులు పాలొనారు.

# కీడలతోనే శారీరక దఢత.. మానసిక ఉతాహం

## పోలీసు విధులో సమరవతగా పనిచేయాలటే కీడలు, వాయామ తపనిసరి: జిలా ఎసీ టి శీనివాసరావు.

## 10వ బెటాలియన్ వారిక కీడలు--2026 ముగిపు వేడుకలో పాలొని, విజేతలకు టోఫీలు, పతకాలు అదజేసిన జిలా ఎసీ.



గదాల జిలా మీడియా టుడే పతినిధి జి నాగరాజు (జూలై 30)

జోగుళాబ గదాల జిలా బీచుపలి వద ఉన తెలగాణ సెషల్ పోలీస్ 10వ బెటాలియన్లో మూడు రోజుల పాటు ఉతాహభరితగా నిరహిచిన వారిక కీడలు--2026 ఘనగా ముగిశాయి. ఇటి ముగిపు కారకమానికి గదాల జిలా ఎసీ టి. శీనివాసరావు ముఖ అతిథిగా హాజరుకాగా, గదాల జిలా జాయిట్ కలెకర్ నరిగ్ రావు గౌరవ అతిథిగా పాలొనారు. 10వ బెటాలియన్ కమాడెట్ ఎ. జయరాజు ఈ కారకమానికి అధక్షత వహిచారు. ఈ సదరగా కీడా పోటీలో విజేతలుగా నిలిచిన అధికారులు, సిబది, కీడాకారులకు ముఖ అతిథులు టోఫీలు, పతకాలు, పశసాపతాలు అదజేసి అభినదిచారు. వివిధ కీడా విభాగాలో పతిభ కనబరిచిన విజేతలను పతేకగా పశసిచారు. ఎసీ టి. శీనివాసరావు మాటాడుతూ కీడలు మనిషి జీవితలో విడదీయరాని భాగమని అనారు. కీడలు శారీరక దఢతాని పెపొదిచడతో పాటు మానసిక పశాతత కమశిక్షణ, నాయకత లక్షణాలు, సమయపాలన, జటు సూరి, ఆతవిశాసాని పెచుతాయని పేరొనారు. పోలీసు ఉదోగ అనేక సవాళతో కూడుకునదని, విధులో సమరవతగా పనిచేయాలటే పతి పోలీసు ఉదోగి నిత వాయామ చేసూ కీడలో పాలొనాలని సూచిచారు. గెలుపు, ఓటములు సహజమని, పోటీలో పాలొని అతుతమ పతిభ కనబరచడతో పాటు కీడా సూరిని చాటడమే నిజమైన విజయమని అనారు. ఇలాటి వారిక కీడలు పోలీసు సిబదిలో ఆరోగకరమైన పోటీ తతాని పెపొదిచడతో పాటు పరసర ఐకత సేహభావ, సేవా నిబదతను మరిత బలోపేత చేసాయని ఎసీ తెలిపారు. జాయిట్ కలెకర్ నరిగ్ రావు మాటాడుతూ పోలీసు సిబది విధి నిరహణలో శారీరక, మానసిక దఢత ఎతో ముఖమని అనారు. కీడలు ఆరోగకరమైన జీవనశైలికి పునాది వేయడతో పాటు కమశిక్షణ, పటుదల, సమషి కషి వటి లక్షణాలను పెపొదిసాయని పేరొనారు. బెటాలియన్ సిబది ఉతాహగా కీడలో పాలొనడ అభినదనీయమని, ఇటువటి కీడా కారకమాలు పోలీసు సిబదిలో ఉతాహాని పెచడతో పాటు వారి కుటుబాలో కూడా ఆనద, ఆతీయతను పెపొదిసాయని అనారు. కీడా సూరితో ముదుకు సాగుతూ విధులో మరిత అకితభావతో సేవలదిచాలని ఆకాక్షిచారు. బెటాలియన్ కమాడెట్ ఎ.జయరాజు మాటాడుతూ, మూడు రోజుల పాటు నిరహిచిన కీడా పోటీలో కమశిక్షణతో పాలొని కారకమాని విజయవత చేసిన అధికారులు, సిబది, కీడాకారులకు, అలాగే కారకమ విజయవత కావడానికి సహకరిచిన పతి ఒకరికీ పతేక ధనవాదాలు తెలిపారు. మహిళలు, కుటుబ సభుల కోస నిరహిచిన పతేక కీడా పోటీలకు విశేష సదన లభిచిదని, ఇలాటి కారకమాలు కుటుబాల మధ అనుబధాని పెపొదిచడతో పాటు మానసిక ఉలాసాని కలిగిసాయని పేరొనారు. మూడు రోజుల పాటు ఉతాహభరిత వాతావరణలో సాగిన వారిక కీడలు--2026 బెటాలియన్లో కీడా సూరి, శారీరక దఢత, మానసిక ఉతాహ, ఐకత, సౌభాతతాని మరిత బలోపేత చేసూ విజయవతగా ముగిశాయి. ఈ కారకమలో బెటాలియన్ అసిసెట్ కమాడెటు పారసారథి రెడి, అలపూర్ సిఐ పదీప్ కుమార్, పాణి వెకటరమణ, రిజర్ ఇనెకరు రాజు, నరసిహారాజు, ఆర్.పీ. సిగ్, శీనివాస్, తిరుపతి, రాజేశ, బెటాలియన్ వెలేర్ ఆఫీసర్ లక్షణ్, ఇతర అధికారులు, సిబది, కుటుబ సభులు, పెద సఖలో పాలొనారు.

# ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ప్రక్రియ కీలకం

## ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు

### -- బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి

భూపాల్ పల్లి / గణపురం వీడియో టుడే జూలై 30

గణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడునూతుల నిషీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియ ఓటర్ల జాబితా ప్రక్షాళనలో అత్యంత కీలకమని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రక్రియకు పార్టీ కార్యకర్తలు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి బూత్లో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు





అవసరమైన సహకారం అందించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నిషీధర్ రెడ్డి గణపురం తహశీల్దార్ను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణపురంమండల కేంద్రంలోని 141వ పోలింగ్ బూత్ సందర్శించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న బూతు లెవెల్ ఆఫీసర్ ఆలూరి కోమల ను కలిసి పోలింగ్ బూత్లో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నమోదవుతున్న దరఖాస్తులు, పరిశీలన విధానం, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల ఇన్చార్జి శివనాత్రి వేణు, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్, బీజేపీ మండల సీనియర్ నాయకులు బొదుల మొగిలి, మాడిశెట్టి సాంబశివుడు, గొర్రె రవి, చెలుమల్ల ప్రవీణ్ కుమార్, 141వ బూత్ అధ్యక్షుడు పెండ్యాల శ్రీకాంత్, యువ నాయకులు జన్నే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కడె పాజెకు 16 గేటు ఎతివేత

## పజలు అపమతగా ఉడాలని అధికారుల పిలుపు




**ఉమడి ఆదిలాబాద్ జిలా బూరో (మీడియా టుడే) జూలై 30**

నిరల్ జిలా కడె పాజెక్ కు గట గటకు భారీగా పెరుగుతున నీటి పవాహతో 16 గేటు పైకి ఎతి నీటిని దిగువకు వదిలిన పాజెకు అధికారులు,ఎడతెరపి లేకుడా కురుసున భారీ వరాలకు పసుత 1,29,982. కూసెకుల వరద ఉదతి కొనసాగుతుది, మొత పాజెకు 18 గేటకు గాను 16 గేటు ఎతి నీటిని దిగువకు వదిలారు.. పాజెకు పూరి సాయి నీటి మట..700 అడుగులు..పసుత.. 1,49,852 అడుగుల నీటి మట నమోదు..పాజెకు పూరి సాయి నీటి నిల సామర 3.495 టీఎసీలు.పసుత 1.883 టీఎసీల నీటి నిల ఉది.పసుత ఇన్ ఫో..1,29,982 కూసెకులు.ఔట్ ఫో 1,49,852 కూసెకులు.మొత పాజెకు గేటు 18 ఉడగా 16 గేటు ఎతి నీటిని దిగువకు వదిలిన అధికారులు లోతటు పాతాల పజలు అపమతగా ఉడాలి తెలిపారు.

# మోరిపిరాల గ్రామ ప్రజల ఆర్థిక చేయూత




**మీడియా టుడే, జూలై30/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొర్పిరాల గ్రామం బాల్య మిత్రుడు సుదగాని కుమార్ సతీమణి మహేశ్వరి గతవారం ఆకలంగా మరణించడం జరిగింది. మృతురాలు కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు మొర్పిరాల గ్రామ ప్రజల సహకారంతో కొంత మొత్తంగా డబ్బులు జమ చేయడం జరిగింది. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృత్తజ్ఞతలు తెలియజేస్తూ , గురువారం రోజు ఆ కుటుంబానికి దైర్యం చెపుతూ జమ చేసిన డబ్బులను ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది . ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదుగుగుంట సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి,మొర్పిరాల మాజీ సర్పంచ్ పంజాల స్వామి, ముద్దసాని లక్ష్మినారాయణ, ముద్దసాని శ్రీనివాస్,నోములు మల్లేశం, ఇంద్రపల్లి మహేష్, ముప్పిడి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలిలి

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 30)**



ప్రస్తుతం ఉపరితల వాతావరణ మార్పుల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నప్పటికీ, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచిస్తున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు వరి సాగు విషయంలో జాగ్రత్తలు పాటించాలని, నీటి లభ్యత తక్కువగా ఉండే చోట ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. బోర్లు, బావులు, ఇతర వనరుల ద్వారా పంట కాలమంతా భరోసా కలిగిన నీటి లభ్యత ఉన్న రైతులు మాత్రమే వరి సాగు చేపట్టాలని తెలిపారు.తగినంత నీటి వనరులు లేని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నష్టాలను నివారించవచ్చన్నారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పంట కుంటలను నిర్మించుకోవాలని, ఫలితంగా వర్షాలు మందగించినప్పుడు నీటి కుంటల్లో నిలువ చేసుకున్న నీళ్లను పంటలకు పారించుకోవచ్చన్నారు. జిల్లాలో కూరగాయల సాగుతో పాటు ఆయిల్ పామ్ తోటల విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను అనుసరించి పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్ లో ఘనంగా గోరింటాకు సంబరాలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 30 :**

స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు సంబరాలు సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పిడి వకుల దేవి, గీకురు కృష్ణవేణి,మాతాజీలు, విద్యార్థులు పాల్గొని ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గోరింటాకు ప్రాముఖ్యత, ఆషాఢ మాస విశిష్టత, భారతీయ కుటుంబ విలువల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సంప్రదాయ పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకోగా, పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణదీర్ తెలిపారు.

# ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్య లక్ష్యం

## విదేశీ పర్యటనకు ఆగస్టు 7 వరకు జిల్లా స్థాయిలో నామినేషన్ ప్రక్రియ - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 30)**

తెలంగాణలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంను చేపట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు హైదరాబాదులోని ఎంసిహెచ్ఆర్డి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ ఏడాది ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో విద్యావ్యవస్థ అధ్యయనానికి వెళ్లి వచ్చిన బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖ జిల్లాల అధికారులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొనగా జోగులాంబ గద్వాల జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారి మైఖేల్, ఉపాధ్యాయులు అగస్టీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రెండో విడత విద్యావ్యవస్థ అధ్యయనానికి సింగపూర్, వియత్నం, చైనా, జపాన్, ఫిన్లాండ్ దేశాలకు మరో బృందాన్ని పంపనున్నట్లు తెలిపారు. మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారని సమాజంలో సమూల మార్పులు తీసుకురావడానికి విద్య దోహదపడుతుందన్నట్లు చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రాబోయే ఐదేళ్లలో విద్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఒక విజన్ తో ముందుకెళ్లాలన్నారు. విద్య, నైపుణ్య అభివృద్ధితోనే యువత భవిష్యత్తు బంగారు మయం అవుతుందన్నారు. అందుకే ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా పాఠశాలలను ప్రారంభిస్తున్నామన్నారు. ఇంటరాక్షన్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన విడుదల చేశారు.అంతర్జాతీయ స్థాయి విద్యా విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం -- ఫేజ్-××" కింద జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను నామినేషన్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ఫేజ్-×లో భాగంగా ఏప్రిల్ 20 నుంచి 24,2026 వరకు తెలంగాణకు చెందిన ఉపాధ్యాయులతో పాటు తాను కూడా ఫిన్లాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటనలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడి ప్రపంచ స్థాయి విద్యా విధానాలు, విద్యార్థి కేంద్రిత బోధన, పాఠశాల నిర్వహణలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసినట్లు పేర్కొన్నారు.ఆ అనుభవాలు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో ఎంతో దోహదపడతాయని తెలిపారు.అదే విధంగా ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో ఫేజ్-××లో భాగంగా ఫిన్లాండ్,సింగపూర్, జపాన్,వియత్నాం,చైనా దేశాలకు రాష్ట్రవ్యాప్తంగా 190 మంది ఉత్తమ ఉపాధ్యాయులు ,ప్రధానోపాధ్యాయులను పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను నామినేషన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు.వీరిలో ప్రిన్సిపల్/జీహెచ్‌ఎం కేడర్ నుంచి ఇద్దరు, స్కూల్ అసిస్టెంట్/పీజీటీ లేదా సమాన కేడర్ నుంచి ఇద్దరు, ఎస్‌జీటీ/టీజీటీ లేదా సమాన కేడర్ నుంచి ఇద్దరు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇద్దరు పురుషులు,నలుగురు మహిళలు ఉండేలా ఎంపిక చేపట్టడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, అదనపు కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ఒక అధికారి సభ్యులుగా ఉన్న జిల్లా స్థాయి కమిటీ నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారినే ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఎంపికకు అర్హులైన అభ్యర్థులు 2026 ఆగస్టు 1 నాటికి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని,కనీసం 10 సంవత్సరాల సేవా అనుభవం ఉండాలని, ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలో 100 మందికి తగ్గకుండా విద్యార్థులు ఉండాలని, ఎలాంటి శాఖాపరమైన విచారణలు, చార్జ్‌షీట్లు లేదా క్రిమినల్ కేసులు ఉండకూడదని, విదేశీ పర్యటనకు అనుకూలమైన ఆరోగ్య పరిస్థితి కలిగి ఉండాలని తెలిపారు. ఎంపికలో గత మూడు సంవత్సరాల పనితీరును సమగ్రంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, పాఠశాల నమోదు పెంపు, డ్రాప్‌అవుట్‌ల తగ్గింపు, వినూత్న బోధనా విధానాలు, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, పాఠశాల అభివృద్ధిలో చేసిన సేవలు, కమ్యూనిటీ భాగస్వామ్యం, ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాల్లో రిసోర్స్ పర్సన్‌గా సేవలు,రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు, పరిశోధన, ఈ-కంటెంట్ రూపకల్పన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, అంతర్జాతీయ విద్యా విధానాలపై అవగాహన వంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారినే ఎంపిక చేస్తామని తెలిపారు. అభ్యర్థులందరి అర్హతలను పూర్తి పత్రాధారాలతో జిల్లా స్థాయిలో ధృవీకరించి, ఆగస్టు 7, 2026లోపు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని, అనంతరం రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ తుది ఎంపిక చేపడుతుందని తెలిపారు. విదేశీ విద్యా అధ్యయన పర్యటన ద్వారా పొందిన అనుభవాలను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసి విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా ఎంపికయ్యే ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆకాంక్షించారు.

# మీడియాను అడ్డుకోవడం ఎందుకు? పారదర్శకతకు తాళం వేయొద్దు...!

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 30**



మెదక్ మున్సిపల్ పాలకవర్గ సర్వసభ్య సమావేశానికి జర్నలిస్టులను అనుమతించకపోవడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. ప్రజలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రజాధనం వినియోగం, వార్డుల అవసరాలు చర్చించే వేదిక అయిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రజలకే చెందింది. అలాంటి సమావేశానికి ప్రజల తరఫున సమాచారాన్ని చేరవేసే మీడియాను దూరంగా ఉంచడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా కనిపిస్తోంది.సాధారణంగా సర్వసభ్య సమావేశాల ఎజెండాను ముందుగానే మీడియాకు అందించడం, సమావేశంలోని ముఖ్యాంశాలను ప్రజలకు తెలియజేయడం ఆనవాయితీ. అయితే ఈసారి మీడియాకు ప్రవేశం నిరాకరించడం వల్ల "అసలు సమావేశంలో ప్రజలకు తెలియకూడని అంశాలు ఏమిటి?" అనే సందేహం సహజంగానే తలెత్తుతోంది.అధికారులు ప్రభుత్వ జీవోను కారణంగా చూపుతున్నప్పటికీ, అదే నిబంధన ఇతర మున్సిపాలిటీల్లో ఎందుకు అమలు కావడం లేదనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం అవసరం. ఒకవేళ నిజంగానే అలాంటి జీవో ఉంటే, దాని వివరాలను బహిరంగంగా వెల్లడించడం ద్వారా అపోహలకు తెరదించవచ్చు. లేకపోతే ఈ నిర్ణయం అనవసర వివాదాలకు దారితీసే అవకాశం ఉంది.మీడియా శత్రువు కాదు; ప్రజల కళ్లూ, చెవులూ. ప్రజలకు సమాచారం చేరవేయడం మీడియా బాధ్యత. మీడియాను అడ్డుకోవడం ద్వారా సమాచారాన్ని నియంత్రించవచ్చేమో కానీ, అనుమానాలను మాత్రం పెంచుతారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకతే విశ్వాసానికి పునాది.మెదక్ మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ఈ అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు భవిష్యత్తులో సర్వసభ్య సమావేశాలను పారదర్శకంగా నిర్వహించి, మీడియాకు తగిన అవకాశం కల్పించడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే విధంగా అవుతుంది. ప్రజల కోసం జరిగే సమావేశాలు ప్రజలకు తెలిసేలా ఉండాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి: సీఎస్



**నిర్మల్ కలెక్టరేట్:(మీడియా టుడే)జూలై 30,2026**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. డీజీపీ సి.వి. ఆనంద్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు 24 గంటలు పనిచేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య, వైద్య ఆరోగ్య శాఖలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, నదుల పరిసర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టరేట్ నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలోని గంగాధర పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన : -సిపి గౌష్ ఆలం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 30 :**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీసు స్టేషన్ ను గురువారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ వార్షిక తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన కమీషనర్ కు స్టేషన్ ఎస్సై వంశీకృష్ణ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డ్ అందించిన గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించబడిన విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్ లో పొందుపరచాలని సూచించారు.తెలంగాణ పోలీసులు టెక్నాలజీ వినియోగంలో భాగంగా ఉపయోగించే సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో ఈ-సమన్ల జారీ మరియు అమలు, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్, దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక మరియు ఆర్థికేతర నేరాల సమాచారం, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలన్నారు. పోలీస్ స్టేషన్ కి కేటాయించబడిన పరికరాలను, అలాగే పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ను బ్లూ కోల్ట్స్ సిబ్బంది వినియోగించే తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై వంశీకృష్ణలతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గణప సముద్రం 15 నుండి17 అడుగులకు చేరిన నీటిమట్టం

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూలై 30**



గణపురం. తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గణప సముద్రం సరస్సు నీటిమట్టం గురువారం సాయంత్రానికి 17 అడుగులకు చేరింది. భారీ వర్షాలకు ముందు సరస్సు నీటిమట్టం 15.05 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 17 అడుగులకు చేరింది. మొత్తం సరస్సు నీటి సామర్థ్యం 30 అడుగులు మరో 13 అడుగుల నీరు చేరితే మత్తడిపడే అవకాశం ఉంటుంది.

# నాంచారిపేట గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం

**మీడియా టుడే, జూలై30/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామంలో గురువారం రోజు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేశం ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి మొక్కను ఇంటి ఆవరణలో లేదా పెరటి స్థలాలలో పెంచాలని కోరారు.మొక్కలు పెంచడం వలన స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన మంచి వాతావరణం ఉంటుందని, గ్రామంలో పచ్చదనం పెరిగితే మంచి వర్షాలు కురుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి శ్రీకాంత్,వార్డు సభ్యులు కప్పే సబిత, గంధమల్ల లక్ష్మి, పోతగాని వెంకటేశ్వర్లు, వరికుప్పల కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ పైళ్ల శేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ కారోబార్ గంధమల్ల బిక్షపతి, సిబ్బంది నాగమని,జాంగిర్, రేణుక, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అత్యవసర సేవలను అందించడంలో బిఆర్ఎస్ శ్రేణులు ముందుండాలి

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి

**మీడియా టుడే,జూలై 30/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ,ఈదురుగాలులకు ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి కోరారు . వర్షాల ప్రభావంతో ఏమైనా సమస్యలు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణమే బిఆర్ఎస్ శ్రేణులు రంగంలోకి దిగి ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు . కూలిపోయే ప్రమాదం ఉన్న పాత ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న గోడలు, చెట్ల కింద నిలబడకూడదన్నారు. ఈదురుగాలుల వల్ల విద్యుత్ వైర్లు తెగిపడే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లరాదన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, వంకలు, కల్వర్టులను దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. వర్షాల కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరిగిన ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు . వర్షాలతో కూలిపోయిన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వారికి మొదటి అవకాశం ఇవ్వాలని అన్నారు .

## కేటీపీపీలో 33వ రోజు నిరసన

### ప్రైవేటీకరణ టెండర్ రద్దు చేయాలని డిమాండ్



**భూపాలపల్లి గణపురం మీడియా టుడే జూలై 30**

గణపురం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటీపీపీలో టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో 33వ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని ఏహెచ్‌పీ, సీహెచ్‌పీ విభాగాల ప్రైవేటీకరణ టెండర్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేటీపీపీ ప్రధాన ద్వారం వద్ద గురువారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల ప్రయోజనాలను కాపాడాలని, శాశ్వత ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని, ప్రైవేటీకరణ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని వారు కోరారు. వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల బలోపేతమే రాష్ట్ర విద్యుత్ రంగానికి మేలు చేస్తుందని తెలిపారు. ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగుల భద్రతకు భంగం కలిగే అవకాశమున్నదని, విద్యుత్ రంగం నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. యాదాద్రి తాప విద్యుత్ కేంద్రంలోని ఏహెచ్‌పీ, సీహెచ్‌పీ ప్రైవేటీకరణ టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని, లేదంటే టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీజీపీఈజేఏసీ అనుబంధ సంఘాలు, సంఘాల నాయకులు, ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

## సిద్దిపేట జిల్లా బీజేపీ కార్మిక విభాగం కన్వీనర్ గా కరణం గణేష్ రవికుమార్ నియామకం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై30**



భారతీయ జనతా పార్టీ(బీజేపీ) సిద్దిపేట జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ గా మెదక్ జిల్లా,చేగుంట మండల కేంద్రానికి చెందిన కర్ణం గణేష్ రవికుమార్ ను నియమించినట్లు బీజేపీ రాష్ట్ర కార్మిక విభాగం కన్వీనర్ అందే శ్రీనివాస్ తెలిపారు.గురువారం రోజు బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అందె శ్రీనివాస్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా గణేష్ రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేసి జిల్లాలో కార్మిక సమస్యలపై పోరాడి కార్మికులకు న్యాయం చేస్తానని,కార్మిక విభాగంను ప్రతి మండల కేంద్రాలలో పటిష్టం చేసి ప్రతి కార్మికునికి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన తెలిపారు.ఈనియామకానికి సహకరించిన ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు చింతల భూపాల్, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ర్యాపాకుల చంద్రశేఖర్ గౌడ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 30**




చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప బయటకు రావద్దని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచించారు. భారీ వర్షాలు కురుస్తుందున వల్ల ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు, కాలువలు వద్దకు యువత, పిల్లలు ,ఎవరు కూడ వెళ్లవద్దన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు, కాలువల దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. అలాగే విద్యుత్ పరికరాలను మరియు విద్యుత్ , స్టంబాలకు దూరంగా ఉండాలి.విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలంచడానికి పోలీసు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఎటువంటి సహాయం కావలన్నా డయల్ 100/112 కి లేదా స్థానిక గ్రామ పోలీస్ అధికారులకు ఫోన్ చేయాలని ఎస్సై జగదీశ్వర్ తెలిపారు

## హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ : సీపీ రష్మీ పెరుమాళ్




చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 30 : వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ గురువారం హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు కార్యాలయానికి చేరుకున్న కమిషనర్‌కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె కార్యాలయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ ఒక మొక్కను నాటారు.ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్‌లోని అన్ని రకాల రికార్డులను మరియు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలను నిశితంగా తనిఖీ చేశారు. అనంతరం ఏసీపీ సదానందం కి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ,ఎస్టీ, పోక్సో మరియు ఇతర గ్రేవ్ కేసుల దర్యాప్తును నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, పారదర్శకంగా ఉంచాలని ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో ఓపికగా మాట్లాడి, వారి సమస్యలను వినాలని అధికారులకు సూచించారు. బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వాటికి త్వరగా పరిష్కారం లభించేలా చొరవ చూపాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సదానందం తో పాటు హుస్నాబాద్ సీఐ శ్రీధర్, చేర్యాల సీఐ రమేష్, ఎస్ఐలు మహేష్, లక్ష్మారెడ్డి, ప్రశాంత్, అభిలాష్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

### 24 గంటలూ కంట్రోల్ రూమ్‌లు పనిచేయాలి - సీఎస్ సంజయ్ జాజు




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 30:**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లా కంట్రోల్ రూమ్‌లు 24 గంటలు పనిచేసేలా చూడాలని సూచించారు. గురువారం రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ తదితర ఉన్నతాధికారులతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ మాట్లాడారు. జిల్లాల వారీగా కురిసిన వర్షపాతం, డ్యాంలలో నీటి నిల్వలు, దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, సహాయక చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుంచి సమాచారం అందిన వెంటనే స్పందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని, పారిశుద్ధ్య పనులను నిరంతరం కొనసాగించాలని, వైద్యారోగ్య శాఖ ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నదుల పరిసరాలకు పశుకాపరులు, మత్స్యకారులు, ఇతరులు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ అన్ని విభాగాలతో సమన్వయంగా పనిచేస్తోందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.మెదక్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాలను తాకకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పాత, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఖమ్మంలో కాంగ్రెస్ పై భగ్గుమన్న బిఆర్ఎస్

### కాంగ్రెస్ అహంకార గద్దె కూలడం ఖాయం

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : అధికార మదంతో బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఆ అహంకార గద్దె కూలడం ఖాయమని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు .ఖమ్మం నగరంలోని 8వ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోద్బలంతో బీఆర్ఎస్ జెండా గద్దెను కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కూల్చివేసిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి, ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై తీవ్ర విమర్శలు గుప్పించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ప్రజల నుంచి విశేషంగా వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రి తుమ్మల అనుయాయులు కుట్రలకు తెరతీశారని మండిపడ్డారు. సామాన్య ప్రజానీకంలో పువ్వాడపై ఉన్న చెక్కుచెదరని అభిమానాన్ని చూసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసహనానికి గురవుతున్నారని, అందుకే ఇలాంటి చర్యలకు ఉసిగొల్పుతున్నారని దుయ్యబట్టారు.సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ జెండా గద్దెలను కూల్చేయాలంటూ చేసిన వ్యాఖ్యలను మంత్రి తుమ్మల తూచా తప్పకుండా అనుసరిస్తున్నారని విమర్శించారు. మాజీ మంత్రి పువ్వాడపై ఉన్న రాజకీయ కక్షతో ఇటువంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఖమ్మంలో కేవలం కూల్చివేతలు చేయడమే మంత్రి తుమ్మల ఎజెండాగా పెట్టుకున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ అనేది కేవలం జెండా గద్దెలు కూల్చితే అంతమైపోయే పార్టీ కాదని నేతలు స్పష్టం చేశారు. పువ్వాడ పై అభిమానం,పార్టీపై విశ్వాసం ఖమ్మం ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాయని గుర్తుచేశారు. భౌతిక నిర్మాణాలను కూల్చడం ద్వారా పువ్వాడ నాయకత్వాన్ని, బీఆర్ఎస్ పార్టీని బలహీనపరచాలని భావించడం కాంగ్రెస్ నాయకుల రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.ఖమ్మం నగరంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. అభివృద్ధిపై ఏమాత్రం దృష్టి పెట్టకుండా కేవలం ప్రతిపక్షంపై కక్ష సాధింపు చర్యలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో జరుగుతున్న ఈ దురాగతాలను ప్రజాస్వామ్యబద్ధంగానే ఎదుర్కొని ముందుకు సాగుతామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో ప్రజల తీర్పే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతుందని, అధికార మదంతో వ్యవహరిస్తున్న నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, బత్తుల మురళి, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, దేవభక్తుని కిశోర్ బాబు, గొల్లపూడి రాంప్రసాద్, సురేశ నాయక్, వీరేందర్ గౌడ్,షకీనా,మాటేటి కిరణ్,ఉస్మాన్,వేగినాటి మధు,భూక్యా ఆశోక్,సద్దాం, దినేష్, సతీష్,రమేశ్, కొమరయ్య, మల్లష్, వెంకన్న,గాంధీ,మందనపునరేష్, రమేశ్,ఉపేందర్,వెంకట్, ప్రవీణ్,రాజలక్ష్మీ, బిక్ష్యం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# కంగ్టి కేజీబీవీ అభివృద్ధికి రూ.44 లక్షలు

### అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

### విద్యార్థినులకు యూనిఫాంలు, బ్లాంకెట్లు, బెడ్‌షీట్ల పంపిణీ



**నారాయణఖేడ్, జూలై 30:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.కంగ్టి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో నాబార్డ్ నిధుల ద్వారా రూ.44 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులకు యూనిఫాంలు, బ్లాంకెట్లు, బెడ్‌షీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థినులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయితే విద్యార్థినులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యూనిఫాంలు, బ్లాంకెట్లు, బెడ్‌షీట్లు వంటి సౌకర్యాలను అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా సౌకర్యాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కంగ్టి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్దార్ నాయక్, వినోద్ పాటిల్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, కృష్ణ ముదిరాజ్, సర్పంచులు బాబు, శ్రీనివాస్ రెడ్డి, లోండే నర్సింలు కురుమ, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్త్రీనిధి ఉమ్మడి జిల్లా డైరెక్టర్‌గా గెలిచిన హీనా బేగంను

# ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణ్‌ఖేడ్,**

స్త్రీనిధి క్రెడిట్ ఫెడరేషన్ పాలకవర్గ ఎన్నికల్లో సంగారెడ్డి మరియు మెదక్ జిల్లాల ఉమ్మడి డైరెక్టర్‌గా ఘన విజయం సాధించిన హీనా బేగం ను నారాయణ్‌ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ఈరోజు ఎమ్మెల్యే సంజీవ రెడ్డి నివాస గృహం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధిలో స్త్రీనిధి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. అలాంటి ప్రతిష్టాత్మక సంస్థకు జిల్లా డైరెక్టర్‌గా మీరు విజయం సాధించడం ఎన్నిక కావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల బలోపేతానికి, మహిళలకు రుణాలు సకాలంలో అందేలా ఆమె మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ పరిధిలోని మహిళల ఆర్థిక ప్రగతికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.అనంతరం జిల్లా డైరెక్టర్ హీనా బేగం మాట్లాడుతూ.. తన విజయం కోసం సహకరించిన ఉమ్మడి జిల్లాలోని మహిళా సంఘాల ప్రతినిధులకు, తనకు అండగా నిలిచిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గారి మార్గదర్శకత్వంలో మహిళల సంక్షేమం కోసం, స్త్రీనిధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడానికి అంకితభావంతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ , మాజీ ఎంపీటీసీ పండరెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీం స్థానిక నాయకులు, గౌస్ చిస్తి ,వివిధ మండలాల సర్పంచులు, తయాబ్ ,శాంతప్ప ఔదత్పూర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు విద్య వైద్యం అందించడమే బిజెపి లక్ష్యం

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్

**మీడియా టుడే, జూలై30/ఆలేరు ఆర్సీ:**



మెడికల్ విద్య విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా వాస్తవ విరుద్ధమైనవి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాలే వాటికి సమాధానం చెబుతున్నాయి. 2014లో దేశంలో 387 మెడికల్ కాలేజీలు ఉండగా, నేడు వాటి సంఖ్య 844కు పెరిగింది. ఎంబిబిఎస్ సీట్లు 51,348 నుంచి 1,39,489కు, పీజీ సీట్లు 31,185 నుంచి 86,360కు పెరిగాయి.(ఏఐఐఎంఎస్) ఎయిమ్స్ సంస్థల సంఖ్య కూడా గణనీయంగా విస్తరించింది.ఈ అభివృద్ధికి తెలంగాణలోని ఎయిమ్స్ బీబీనగర్ ప్రత్యక్ష సాక్ష్యం. ఒకప్పుడు తెలంగాణలో ఎయిమ్స్ లేకపోగా, నేడు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో ఎయిమ్స్ ఏర్పాటు చేసి వైద్య విద్యతో పాటు ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చింది కేంద్ర ప్రభుత్వమే. తెలంగాణ ప్రజలకు ఎయిమ్స్ ను ఇచ్చిన మోదీ ప్రభుత్వం ఒకవైపు ఉంటే, అదే ప్రభుత్వంపై మెడికల్ విద్యను నాశనం చేసిందని ఆరోపించడం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయమే. విమర్శలు చేయాలంటే వాస్తవాల ఆధారంగా చేయాలి. కేంద్ర ప్రభుత్వం వైద్య విద్యను విస్తరించిందా లేదా అన్నదానికి బీబీనగర్ ఎయిమ్స్ ప్రత్యక్ష నిదర్శనం.ప్రజలు అసత్య ప్రచారాన్ని నమ్మకుండా, అభివృద్ధిని చూసి నిర్ణయం తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ కోరుతున్నాను అని అన్నారు.

# స్త్రీనిధి బలోపేతానికి కృషి చేస్తా: హీనాబేగం

## అర్హులైన ప్రతి మహిళకు సకాలంలో రుణాలు అందేలా చర్యలు

**నారాయణఖేడ్:** మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీనిధి సంస్థ గొప్ప ఆసరాగా నిలుస్తోందని, సంస్థను మరింత బలోపేతం చేసి రుణాల పంపిణీ ప్రక్రియను సులభతరం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మెదక్, సంగారెడ్డి జిల్లాల స్త్రీనిధి క్రెడిట్ ఫెడరేషన్ పాలకవర్గ డైరెక్టర్‌గా ఎన్నికైన హీనాబేగం తెలిపారు.నాగల్‌గిద్ద మండలం ఏస్గి గ్రామానికి చెందిన హీనాబేగం బుధవారం డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం నారాయణఖేడ్‌లో విలేకర్లతో మాట్లాడుతూ, అర్హులైన ప్రతి మహిళకు సకాలంలో రుణాలు అందేలా ప్రత్యేక దృష్టి



సారిస్తానన్నారు.క్షేత్రస్థాయిలో పేదరిక నిర్మూలనతో పాటు మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చర్యలు తీసుకోవడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తానన్నారు.మహిళా సాధికారత కేవలం ఆర్థిక సహాయానికి మాత్రమే పరిమితం కాకూడదని హీనాబేగం అన్నారు. మహిళల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని, వారిపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, స్త్రీనిధి సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందుబాటులో ఉంటానని హీనాబేగం వివరించారు.

## జగదేవపూర్‌కే యంగ్ ఇండియా స్కూల్..! పోరాటానికి సిద్ధమైన సాధన సమితి.. ప్రభుత్వం పై ఒత్తిడి పెంచే నిర్ణయం



**జగదేవ్ పూర్ :జూలై 30, (మీడియా టుడే)**

గజ్వేల్ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను జగదేవపూర్ మండలంలోనే ఏర్పాటు చేయాలని యంగ్ ఇండియా పాఠశాల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం మండల తహసీల్దార్ నిర్మలకు వినతిపత్రం అందజేసిన సమితి సభ్యులు, జగదేవపూర్ శివారులోని పీర్లపల్లి గ్రామానికి చెందిన 41.28 ఎకరాల విద్యాశాఖ భూమి ఇప్పటికే ప్రభుత్వ ఆధీనంలో ఉన్నందున అదే స్థలంలో పాఠశాల నిర్మిస్తే భూసేకరణ అవసరం ఉండదని తెలిపారు. మూడు జిల్లాల సరిహద్దులో వెనుకబడిన ఈ ప్రాంతంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన రెసిడెన్షియల్ విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. యంగ్ ఇండియా పాఠశాల కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. డిమాండ్ నెరవేరే వరకు దశలవారీగా ఆందోళనలు చేపట్టి అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఓం ప్రకాష్, శ్రీనివాస్ గౌడ్, ఎల్లేష్, రాజు, పద్మారావు, జ్యోతి మహేష్, దీన రాజలింగం, రజిత పరుశురాం, సాధన సమితి సభ్యులు కృష్ణ, శ్రీధర్, నరసింహులు, సురేష్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులుగా ఎల్లంకి మురళి నియామకం

## నియామక పత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు : పూస శ్రీనివాస్

**మీడియా టుడే వలిగొండ జూలై : 30**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మలిదశ ఉద్యమంలో 2009 సంవత్సరము నుండి తెలంగాణ ఉద్యమములో చురుకైన పాత్ర పోషించి అన్నివర్గాలు, సబ్బండ జాతులను ఏకం చేసినందున, సీమాంధ్ర పార్టీల కుట్రలను చేదించి యువతను ఉద్యమం వైపు నడిపించి, మరో పోరాటానికి సిద్ధమవుతున్న ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ ఆధ్వర్యంలో వలిగొండ మండల తెలంగాణ ఉద్యమ కారుల సంఘం అధ్యక్షులు గా ఎల్లంకి మురళి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 గజాల స్థలము, నెలకు రూ.30 వేల పెన్షన్, రూ.25లక్షల వరకు హెల్త్ కార్డు, తెలంగాణ ఉద్యమకారుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబోలు జంగయ్యలకు నియామకం పత్రం అందజేశారు.

# ఘనంగా రమనేశ్వరంలో గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు

## శ్రీ రమణానంద మహర్షి వారి దివ్య దర్శన పొందిన భక్తులు



**మీడియా టుడే,జులై 30/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని రమణేశ్వరంలో గురుపూర్ణిమ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు విచ్చేసి సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి వారి దివ్య దర్శనం పొందారు.ఈ సందర్భంగా సిద్ధగురు మాట్లాడుతూ, గురుపూర్ణిమకు ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉందని వివరించారు. భగవాన్ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన అనంతరం తన తొలి ధర్మోపదేశాన్ని కాశీ సమీపంలోని సారనాథ్‌లో ఈ పౌర్ణిమ రోజునే అందించారని, అందువల్ల గురువారం రోజును గురుపూర్ణిమగా కూడా ఆచరిస్తున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తి తన సద్గురువును భక్తిశ్రద్ధలతో ఆరాధించడంతో పాటు పరమశివుడిని, భగవాన్ బుద్ధునినీ ఈ పవిత్ర దినాన పూజించాలని సూచించారు. గురుపూర్ణిమ వేడుకల్లో భాగంగా సిద్ధగురు భక్తులతో కలిసి సామూహిక ధ్యానం నిర్వహించారు. అనంతరం పంచకుండాత్మక హవనం, భగవాన్ బుద్ధునికి అభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. కుండపోత వర్షం కురిసినప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిమంది రమణేశ్వరానికి చేరుకుని సిద్ధగురు వారి ఆశీస్సులు స్వీకరించి ఆధ్యాత్మిక ఆనందంతో తమ ఇళ్లకు తిరిగి వెళ్లారు.

# ఘనాపూర్ ఆనకట్టను పరిశీలించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

## సెల్ఫీలు, వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలో పెట్టొద్దని హెచ్చరిక

**మెదక్: జిల్లా మీడియా టుడే జూలై 30:**



మెదక్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏడుపాయల సమీపంలోని ఘనాపూర్ ఆనకట్టను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గురువారం పరిశీలించారు. ఆనకట్టలోకి వస్తున్న నీటి ప్రవాహం, నీటిమట్టం, పరిసర ప్రాంతాల పరిస్థితిని పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఆనకట్ట పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను నియంత్రించాలని సూచించారు.నీటి ప్రవాహం వద్ద సెల్ఫీలు, వీడియోలు తీసేందుకు ప్రయత్నించి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని ఎస్పీ హెచ్చరించారు. పర్యాటకులు, స్థానికులు వరద నీటిలోకి దిగడం, ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ఆనకట్ట దిగువ ప్రాంతాల్లో పశువులను మేపే కాపరులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో వాగులు, కాలువలు, ఇతర వరద ప్రాంతాల వైపు పశువులను తీసుకెళ్లవద్దని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. వర్షాల సమయంలో ప్రజలు పోలీసు శాఖ సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి, పాపన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

-ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన బోధన అందించాలి

-ఖమ్మం నగరం 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం ఖమ్మం కార్పోరేషన్ పరిధి 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూపాఠశాల వయస్సు గల ప్రతి ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ ప్రోత్సహించారు. విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు, అధికారులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనం అన్నం, ఆకుకూరల పప్పు, సాంబారు, రాగిజావ ను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మహాలక్ష్మితో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు మంత్రులు, ప్రభుత్వ విప్ శంకుస్థాపన

కోరుట్ల మీదుగా బాసరకు ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రారంభం

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 30**



మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పక్కాగా అమలు చేస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం వేములవాడ--కోరుట్ల మీదుగా బాసరకు కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. మహిళల ఉచిత ప్రయాణంతో ఆర్టీసీలో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. కొత్త బస్సులు కొనుగోలు చేయడంతో పాటు సిబ్బంది నియామకాలు కూడా చేపడుతున్నామని వెల్లడించారు. 1984లో నిర్మించిన వేములవాడ బస్‌స్టేషన్‌ను రూ.1.62 కోట్ల వ్యయంతో ఆధునీకరిస్తున్నామని చెప్పారు దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు రోజూ సుమారు 250 బస్సులు, 560 ట్రిప్పులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. కోరుట్ల మీదుగా బాసరకు కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సును ప్రారంభించామని గతంలో ముంబైకి కూడా బస్సు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాట పట్టించామని, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.రోజుకు 50 వేల మంది వేములవాడ బస్ స్టేషన్ నుంచి ప్రయాణం చేస్తున్నారని వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 334.11 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి రూ. 11,668 కోట్లు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. 2600 కొత్త బస్సులు కొనుగోలు చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 కోట్లతో బస్ స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామని, ఆర్టీసీ ఉద్యోగుల దాదాపు రూ.1000 కోట్ల పీఎఫ్ బకాయిలు, 600 కోట్ల సీసీఎస్ బకాయిలు చెల్లించామని వెల్లడించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రజారవాణా సంస్థగా తెలంగాణ ఆర్టీసీ మహిళలకు ఉచిత ప్రయాణాన్ని విజయవంతంగా అందిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వరుణ పూజలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇటీవల కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అదే అభివృద్ధి దిశగా వేములవాడ తిప్పాపూర్ బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషకరమన్నారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... వేములవాడ తిప్పాపూర్ బస్‌స్టేషన్ ఆధునీకరణకు రూ.1.62 కోట్లు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులు, ప్రయాణికులకు ఈ ఆధునీకరించిన బస్‌స్టేషన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో పలుమార్లు కూలిపోయిన బస్‌స్టేషన్ సమీప వంతెనను భూ నిర్వాసితులకు న్యాయం చేసి పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.249.40 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, ఎస్పీ మహేష్ బి గితే, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్--నిర్మల్--ఆర్మూర్ రైల్వే మార్గానికి కేంద్రాన్ని కోరిన బీజేపీ నేతలు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (మీడియా టుడే) జులై 30**



ఆదిలాబాద్--నిర్మల్--ఆర్మూర్ రైల్వే మార్గాన్ని త్వరితగతిన మంజూరు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతూ తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఈరోజు ఢిల్లీలో గౌరవ కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ గారిని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ రైల్వే మార్గం ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కీలకమని, ప్రజల రవాణా సౌకర్యాలతో పాటు వ్యాపార, ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయని ఈ సందర్భంగా వివరించారు.

# గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి

## గ్రామ సర్పంచ్ జయప్రకాష్.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 30):**




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం లింగోటం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణలో గురువారం గ్రామ సర్పంచ్ తాడెం జయప్రకాశ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, తక్కువ వర్షపాతం (ఎల్ నినో) పరిస్థితులు, తాగునీటి నిర్వహణ, ప్రజా సమస్యలు మరియు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామ ప్రజలతో చర్చించారు.గ్రామ ప్రజల సూచనలు, అభిప్రాయాలను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు."గ్రామాభివృద్ధే మా లక్ష్యంగా పనిచేస్తానని ప్రజల భాగస్వామ్యమే మా బలం." అని అన్నారు.

# జిల్లా ప్రాజెక్టు పనులను సకాలంలో పూర్తి చేయాలి.

## - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.



**మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి:-**
జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత్‌మాల జాతీయ రహదారి, రైల్వే లైన్ డబ్లింగ్, టీజీఐఐసీ బ్రహ్మోస్ క్షిపణి తయారీ పారిశ్రామిక పార్కు, ఉదండపూర్ ఆర్ అండ్ ఆర్, తదితర ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిని ఆమె సమీక్షించారు. ముందుగా జిల్లాలో భారత్‌మాల జాతీయ రహదారి ప్రాజెక్టు కి సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులు, అవార్డులు పూర్తయిన భూయజమానులకు పరిహారం చెల్లింపులు, మ్యుటేషన్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత సమావేశంలో లేవనెత్తిన పెండింగ్ పనులకు సంబంధించి తీసుకున్న చర్యలపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటిదాకా సేకరించిన భూమికి సంబంధించిన పరిహారం చెల్లింపులను లబ్ధిదారుల ఖాతాలలో వేగవంతం చేయాలని అన్నారు. వివాదాస్పద భూములకు సంబంధించిన అంశాలను వెంటనే పరిష్కరించి చెల్లింపులు పూర్తి చేయాలని చెప్పారు. రైల్వే లైన్ డబ్లింగ్‌కు సంబంధించిన భూసేకరణలో అవార్డులు, విచారణలు, పెండింగ్ భూసేకరంకు సంబంధించిన ప్రక్రియలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల అభ్యంతరాలు ఉన్న ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి సమావేశాలు నిర్వహించి సమస్యలుపరిష్కరించాలని సూచించారు. రైల్వే అధికారుల సమన్వయ లోపంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి సమావేశానికి వేర్వేరు అధికారులు హాజరవుతుండటంతో కమ్యూనికేషన్‌లో అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇకపై వారంలో ఒకటి లేదా రెండు రోజులు మహబూబ్‌నగర్ ప్రాజెక్టుకు కేటాయించి సంబంధిత అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో ఈ రైల్వే ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగినదని, శాఖల మధ్య సమన్వయం పెంచాలని చెప్పారు. దేవరకద్ర మండలంలో బ్రహ్మోస్ క్షిపణి తయారీ పరిశ్రమకు సంబంధించిన భూసేకరణ పనులను కూడా వేగవంతం చేయాలని అన్నారు. టీజీఐఐసీ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో పని చేసి భూసేకరణను వేగవంతం చేయాలని అన్నారు. ముందుగా ప్రభుత్వ భూమిని సర్వే చేసి, ఎలాంటి ఆక్రమణలు లేని సుమారు 63 ఎకరాలను అడ్వాన్స్ పొజిషన్ ద్వారా వెంటనే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టుల పనులు ఎలాంటి జాప్యం లేకుండా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ (ఎం.జి.కె.ఎల్.ఐ.) ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, అవార్డుల జారీ, పనుల పురోగతిపై కూడా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు ఎంత భూమికి డిక్లరేషన్లు జారీ అయ్యింది, ఎన్ని అవార్డులు పెండింగ్‌లో ఉన్నాయి అనే విషయాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణయించిన కాలపట్టిక ప్రకారం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డిక్లరేషన్లు, అవార్డులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు పనులకు ఆటంకంగా ఉన్న భూసేకరణ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీలతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మిడ్జిల్ మండలంలోని భూసేకరణకు సంబంధించి గ్రామస్థులతో చర్చలు జరిపి గ్రామపంచాయతీ తీర్మానాలు, అవసరమైన అంగీకార పత్రాలు సేకరించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూముల విషయంలో ఎలాంటి అపోహలు, వివాదాలు లేకుండా సంబంధిత రికార్డులు, దరఖాస్తులు, సర్వే వివరాలు పూర్తిస్థాయిలో పరిశీలించాలని, ప్రతి అంశాన్ని స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఉదండపూర్ రిజర్వాయర్ పునరావాసం మరియు పునర్నిర్మాణం పనులపై సమీక్ష నిర్వహించారు. పునరావాస కాలనీల్లో ప్లాట్ల కేటాయింపు, మౌలిక సదుపాయాలు, తాగునీటి పైప్‌లైన్, ఇతర సౌకర్యాల కల్పన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఆర్ అండ్ ఆర్ అవార్డులు, చెల్లింపులను కూడా త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే నంబర్ల వారీగా పెండింగ్ భూములు, అవార్డులు, చెల్లింపులు, ఇతర సమస్యల వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ప్రతి సమస్యకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్. బి హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, జాతీయ రహదారుల శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, మండల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి 45 రోజులకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలి: జడ్.పి సి.ఈ.ఓ వెంకట రెడ్డి.

**మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి:-**
జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్‌లలో ప్రతి 45 రోజులకు ఒకసారి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సి.ఈ.ఓ) వెంకట్ రెడ్డి, ప్రత్యేక అధికారులకు కోరారుపంచాయతీరాజ్ చట్టం--2018 ప్రకారం ఈ సమావేశాలకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, శాశ్వత ఆహ్వానితులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. సమావేశాలు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడేలా ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, అజెండాలోని అన్ని అంశాలపై సమగ్రంగా చర్చ జరిగేలా చూడాలని, సమావేశాల మినిట్స్‌ను సక్రమంగా నమోదు చేసి, ఆమోదించిన తీర్మానాలపై తదుపరి చర్యలు చేపట్టేలా పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, సమావేశాల సమర్థవంతమైన నిర్వహణకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులకు (ఎం.పి.డి.ఓ లకు) అవసరమైన మార్గదర్శకాలు అందించాలని కోరారు.
ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

# పోలీసులు తమ సేవలను బాధ్యతాయుతంగా నిర్వహించాలి.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 30):**
ప్రజలకు నాణ్యమైన సత్వర పోలీసు సేవలు అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా అందించేందుకు ప్రతి అధికారి పనిచేయాలని నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ సూచించారు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పోలీస్ స్టేషన్ను గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్రైమ్ రికార్డులు పెండింగ్ కేసుల దర్యాప్తు శాంతి భద్రతల పరిస్థితిపై సమీక్షించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఖరీఫ్, రబీ సీఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలి

## -- సివిల్ సప్లైస్ డైరెక్టర్ శ్యాంప్రసాద్ లాల్

**మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి:-**
రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ గురువారం మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించి 2025--26 ఖరీఫ్, రబీ సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) డెలివరీల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా భూత్పూర్ మండలంలోని భాను పార్బాయిల్డ్ రైస్ మిల్, తాటికొండలోని నరహరి పార్బాయిల్డ్ రైస్ మిల్‌ను తనిఖీ చేసి మిల్లింగ్ ప్రక్రియ, బియ్యం నిల్వలు, సీఎంఆర్ సరఫరా పురోగతిని పరిశీలించారు. తనిఖీ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడిన డైరెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్ డెలివరీలను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతం చేయాలని ఆదేశించారు. మిల్లింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి భారత ఆహార సంస్థ (ఎఫ్.సీ.ఐ)కి బియ్యం సరఫరాను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన జిల్లా పౌర సరఫరాల అధికారులు, జిల్లా మేనేజర్లు ఎఫ్‌సీఐ అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో 2025--26 ఖరీఫ్, రబీ సీజన్ సీఎంఆర్ డెలివరీలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న డెలివరీలను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు, రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎప్పటికప్పుడు పురోగతిని



పర్యవేక్షిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మహబూబ్ నగర్ డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల ఉద్యమిస్తున్న యుఎస్ఎఫ్.

### విద్యార్థులు యుఎస్ఎఫ్ఐ లో చేరండి.

### జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 30):**
నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల ఉద్యమిస్తున్న యూఎస్ఎఫ్ లో చేరాలని నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ మాట్లాడుతూ యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో వివిధ కళాశాలల్లో సభ్యత్వాల నమోదు కార్యక్రమం గురువారం నిర్వహించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం యుఎస్ఎఫ్ఐ ముందుండి కొట్లాడుతుందని వారు అన్నారు. విద్యార్థుల సభ్యత్వాలు నమోదు చేస్తూ. విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటూ యుఎస్ఎఫ్ ఐ లో చేరండి అని మీ యొక్క సమస్యను పరిష్కరించుకోండి అని విద్యార్థులకు తెలియజేస్తూ సభ్యత్వాన్ని నమోదు చేయించారు. అనునిత్యం పెండింగ్ స్కాలర్షిప్లపై మరియు హాస్టల్ సమస్యలపై పోరాడుతున్న యుఎస్ఎఫ్ఐ సంఘంలో సభ్యత్వాన్ని నమోదు చేసుకోండి వారు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ కమిటీ సభ్యులు, సోమ్లా నాయక్, పండు ,శ్రీకాంత్, బబులు, మహేశ్వరి, హారిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటీస్ ఫౌండేషన్‌లో భారీ ఉద్యోగ అవకాశాలు

### ఆగస్టు 3న మెదక్‌లో జాబ్ మేళా - యువత సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 30:**
మెదక్ జిల్లాలోని హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటీస్ ఫౌండేషన్‌లో వివిధ విభాగాల్లో భారీ స్థాయిలో ఉద్యోగాల భర్తీ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. హోటల్, ఫుడ్, హాస్పిటాలిటీ, మార్కెటింగ్, ఫుడ్ టెక్నాలజీ, మెకానికల్, ఎలక్ట్రికల్, ఐటీ, హెచ్‌ఆర్, అకౌంట్స్ తదితర రంగాల్లో అనుభవం ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. భర్తీ చేయనున్న పోస్టుల్లో ఆపరేషన్ మేనేజర్, ప్రొడక్షన్ మేనేజర్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్, డిస్ట్రిబ్యూషన్ ఎగ్జిక్యూటివ్, మెయింటెనెన్స్ మేనేజర్, మెయింటెనెన్స్ ఎగ్జిక్యూటివ్, స్టోర్ ఇన్‌చార్జ్, స్టోర్ ఎగ్జిక్యూటివ్, క్వాలిటీ ఇన్‌చార్జ్, క్వాలిటీ ఎగ్జిక్యూటివ్, క్వాలిటీ జూనియర్ ఎగ్జిక్యూటివ్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్, కుక్స్/షెఫ్స్, ఐటీ ఎగ్జిక్యూటివ్, ప్రొక్యూర్‌మెంట్/పర్చేజ్, అకౌంట్స్ పోస్టులు ఉన్నాయి. పోస్టును బట్టి 1 నుంచి 10 సంవత్సరాల వరకు అనుభవం అవసరం కాగా, వయోపరిమితి 21 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉంటుంది. ఎంపికైన వారికి అర్హత, అనుభవాన్ని బట్టి నెలకు రూ.18,000 నుంచి రూ.80,000 వరకు వేతనం అందజేస్తారు. కుక్స్/షెఫ్స్ పోస్టులకు వేతనం అనుభవం ఆధారంగా నిర్ణయిస్తారు. అన్ని పోస్టుల పని ప్రదేశం మెదక్‌గా ఉంటుంది. ఈ ఉద్యోగాల కోసం 2026 ఆగస్టు 3 (సోమవారం) మెదక్ ప్రైవేట్ ఐటీఐ (సబ్ స్టేషన్ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# సెప్టెంబర్ 1లోపు జూూ రద్దు, 2003 ఌూజ ఉపాధ్యాయులకు పాత పెన్షన్, PRC అమలు చేయాలి: PRTU TS

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 30**



హవేలీ ఘన్పూర్ మండలం రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లైన జూూ రద్దు, 2003 ఌూజ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు, అలాగే ూ=జ అమలును 2026 సెప్టెంబర్ 1లోపు ప్రభుత్వం పూర్తి చేయాలని ూ=ుఖ యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. మల్లారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడు సుభాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లపై తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకుని నిర్ణీత గడువులోగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం సెప్టెంబర్ 1, 2026 నాటికి ఈ డిమాండ్లను అమలు చేయకపోతేూ=ుఖ యూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని ఎల్. మల్లారెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు సుభాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ 154వ బూత్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం

### రీ-నామినేషన్ ఫారాల సమర్పణ 100% పూర్తి -

### - అన్ని పార్టీల బీఎల్ఏ-2ల సమిష్టి కృషికి సర్పంచ్ ఆకుల మల్లేష్ అభినందనలు

**ములుగు జిల్లా మల్లంపల్లి (మీడియా టుడే) జూలై 30:**
శ్రీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 154వ పోలింగ్ బూత్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రీ-నామినేషన్ ఫారాల సమర్పణ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏ-2లు సమిష్టిగా పూర్తి చేసిన రీ-నామినేషన్ ఫారాలను బీఎల్ఓ బత్తోజు ఉమా గారికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేష్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేయడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదవడం అత్యంత కీలకమని, ఆ దిశగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏ-2లు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తిచేయడంలో విశేషంగా కృషి చేసిన బీఎల్ఓ బత్తోజు ఉమా గారికి, అన్ని పార్టీలకు చెందిన బీఎల్ఏ-2లకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎన్నికల సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ఇదే స్ఫూర్తితో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జె. స్వర్ణ, వీవో ఏ. అరెల్లి ఉమా, బీజేపీ తరఫున బైకాని



మహేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ తరఫున గుగులోత్ లచ్చిరాం, బీఆర్ఎస్ పార్టీ తరఫున భూక్య దేవేందర్, అలాగే గుగులోత్ ఈరు, మడిపోజు వెంకన్న, దాసరి రాజయ్యతో పాటు అన్ని పార్టీల బీఎల్ఏ-2లు, గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు విలువైనదనే సందేశంతో శ్రీనగర్ గ్రామం ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

### అధికారులు సమన్వయంతో

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేయాలి.**

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 30): అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అమలుపరచాలని టీపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల గురువారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశం కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూఅధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి సమర్థవంతంగా అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మీ మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కంకర వేశారు తారు రోడ్డు మరిచారు

## -అవస్థలు పడుతున్న కాలనీవాసులు

**మీడియా టుడే ప్రతినిది**

**. నిజామాబాద్ జిల్లా జూలై 30 :**



ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని రాజారాం నగర్ లో డాక్టర్ గోవింద్ దవాఖాన ఎదురుగా గల రోడ్డును టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో తారు రోడ్డు వేస్తామని ఉన్న రోడ్డును తవ్వేసి 40 ఎం ఎం కంకర వేశారు. దానిమీద తారు రోడ్డు వేయడం మరిచారు. దీంతో ఆ కంకర మీదుగా ద్విచక్ర వాహనాలు వెళ్లలేక, కాలినడకన వెళ్లే పరిస్థితి లేనందున ప్రజలు లబోదిబోమంటున్నారు. సౌకర్యం కోసం రోడ్డు నిర్మాణం జరుగుతుందంటే కాలనీవాసులు చాలా సంతోషించారు. అయితే రోడ్డు అర్ధాంతరంగా ఆగిపోవడంతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పుడు వర్షాకాలం వర్షాలు భారీగా కురవడంతో రోడ్డుపై నీరు ఎక్కడికక్కడే నిలిచి చెరువుల తలపిస్తుంది. ముందే రాకపోకలకు ఇబ్బందిగా ఉంటే వర్షం నీరు నిలిచి ప్రజలు దోమలు కీటకాదులతో భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తై బజార్ రద్దుతో

## మున్సిపల్ ఆదాయానికి గండి



**రాయికల్-మీడియా టుడే-జూలై 30:**

రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశము గురువారం మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఇందులో వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు బ్లీచింగ్ పౌడర్ చల్లుట, వార్డులలో ఫాగింగ్ చేయుట, అంటీ లార్వా స్ప్రే చేయుట, వర్షపు నీరు నిల్వ ఉండకుండా మోటార్ల ద్వారా తొలగించుట వంటి వాటి గురించి కౌన్సిల్ సభ్యులు చర్చించినారు. చైర్మన్ మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. పట్టణాభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లతో మాట్లాడినా కూడా వారి నుండి తగిన స్పందన లేదని అన్నారు. పట్టణములో తైబజార్ పెట్టకపోవడం వలన మున్సిపల్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని కౌన్సిల్ సభ్యులు చర్చించినారు. ఈ సమావేశములో మున్సిపల్ కమీషనర్ మనోహర్, కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, భుక్యా రాకేష్ నాయక్, వేముల మౌనిక, పల్లికొండ గంగాధర్, పుర్రె శ్రీధర్, కల్లెడ చిన్న ధర్మపురి, కో ఆప్షన్ సభ్యులు వల్లకొండ మహేష్, సుదవేని లత, ఇర్ఫాన్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాల నేపథ్యంలో

## అప్రమత్తంగా ఉండాలి



**రాయికల్-మీడియా టుడే-జూలై 30:**

రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎంపిడిఓ చిరంజీవి, తహశీల్దార్ నాగార్జునలు మండలంలోని పలు గ్రామపంచాయతీలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, కల్వర్టుల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలు, వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి అవసరమైన వసతి ఇతర ఏర్పాట్లు చేయాలని... చెరువులు, కుంటలు నిండిన నేపథ్యంలో చేపలు పట్టేందుకు లేదా సందర్శన కోసం ఎవరూ వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్యదర్శులను, జిపిఓలను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే తక్షణమే డీ-వాటరింగ్ చర్యలు చేపట్టి నీటిని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, భుక్యా రాకేష్ నాయక్, పుర్రె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, కునారపు భూమేష్, వేముల రాము, మేనేజర్ వెంకట్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి




**మీడియా టుడే, జూలై30/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కోనాపురం గ్రామం గురువారం రోజు బాలవికాస ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి అన్నారు. కోనాపురం గ్రామంలో బాలవికాస సంస్థ ఆదర్శ గ్రామ నిర్మాణంలో భాగంగా గ్రామసభను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలవికాస సంస్థ 4 శతాబ్దాలుగా సామాజిక అభివృద్ధి పథకాలను చేపడుతూ పథకాల నిర్వహణకు ముందు జననిర్మాణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామాల్లో స్థిరమైన మార్పును అభివృద్ధిని సాధిస్తూ, కులమత, వర్గాలకు అతీతంగా ప్రజల భాగస్వామ్యంతో పథకాలను రూపొందిస్తూ, వ్యక్తిగత సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తూ ప్రజలే నాయకులుగా యాజమాన్యులుగా లబ్ధిదారులుగా పథకాల నిర్వహణలోనూ కొనసాగింపులో జననిర్మాణమే ధ్యేయంగా సుస్థిర అభివృద్ధికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రజల్లో అవగాహన ఉంటే ఆలోచన ఉంటుందని, ఆలోచన బాగుంటే ఆచరణ బాగుంటుందని, ఆచరణలు బాగుంటే అభివృద్ధి బాగుంటుందని, మహిళా అభివృద్ధి, మంచి నీటి పథకాలు, రైతులకు సేద్యం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటు వంటి అనేక పథకాలను నిర్వహిస్తూ ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం ద్వారా గ్రామాల్లో స్థిరమైన మార్పును జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతిగాంచిన గంగదేవి పల్లి నమూనాలో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి సంస్థ కృషి చేస్తుందని అన్నారు. బాలవికాస సంస్థ ఆదర్శ గ్రామ పథకం మేనేజర్ మంజుల మాట్లాడుతూ ఆదర్శ గ్రామం అంటే రోడ్లు ,భవనాలు, నిర్మించుకోవడం కాదని, వినూత్న కార్యకలాపాలను చేపడుతూ క్రమశిక్షణతో గ్రామ ప్రజలందరూ కట్టుబాట్లు, నియమాలు పద్ధతులు పెట్టుకొని వాటిని పాటిస్తూ ఊరంతా కలిసి ఒకే మాట, ఒకే బాట ,ఐక్యంతో ఉంటే ఆదర్శ గ్రామం సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఒగ్గు మధు, బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ రమేష్ , డెవలప్మెంట్ ఏజెంట్ కృష్ణ, వార్డు సభ్యులు పసుపుల కనకయ్య, అంకనపల్లి శ్రీలత బంగారు రెడ్డి, పసుపుల కనకయ్య, నీళ్ల మమతా దుర్గయ్య, గ్రామస్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో వేగవంతమైన చర్యలు

**46వ వార్డులో ప్రమాదకర మట్టి గోడ తొలగింపు- సమిండ్ల వాణి శ్రీనివాస్ మున్సిపల్ చైర్‌పర్సన్..**





**జగిత్యాల మీడియా టుడే జూలై 30**

జగిత్యాల పట్టణంలోని 46వ వార్డులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాత మట్టి గోడ ప్రమాదకరంగా మారి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నట్లు, అలాగే ఒక ఇంటి పైకప్పు దెబ్బతిన్నట్లు స్థానిక కౌన్సిలర్ అనీస్ ఖుతీజా (అహ్మద్) మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ గారి దృష్టికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ గారు మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ గారు, మున్సిపల్ అధికారులతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదకరంగా ఉన్న పాత మట్టి గోడను జేసీబీ సహాయంతో వెంటనే తొలగించి ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టారు. అనంతరం వర్షాల కారణంగా ఇంటి పైకప్పు దెబ్బతిన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందించాల్సిన సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత గోడలు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, నీటి నిల్వలు లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు కనిపించిన వెంటనే జగిత్యాల మున్సిపాలిటీకి సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు జగిత్యాల మున్సిపాలిటీ టోల్ ఫ్రీ నంబర్ -- 7330653331 కు సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రతే మున్సిపాలిటీ ప్రథమ ప్రాధాన్యత అని, సమస్యల పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, స్థానిక కౌన్సిలర్ అనీస్ ఖుతీజా (అహ్మద్), టీపీబీఓ శ్రీకర్ మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రూపురేఖలు మార్చనున్న రూ.76.46 కోట్ల అభివృద్ధి పనులు

**రోడ్లు, డ్రైన్లు, స్పోర్ట్స్ అరేనా సహా పలు మౌలిక వసతులకు శ్రీకారం**

**2034 లక్ష్యంగా సమగ్ర నగరాభివృద్ధి ప్రణాళిక అమలు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 30):** ఉప్పల్ నియోజకవర్గంలో రూ.76.46 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం శంకుస్థాపన చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామంతాపూర్, వెంకటరెడ్డి నగర్, చిల్కానగర్, ఉప్పల్, చెర్లపల్లి, వాంపుగూడ, కాప్రా ప్రాంతాల్లో రోడ్లు, స్టార్మ్‌వాటర్ డ్రైన్లు, ఫుట్‌పాత్‌లు, మల్టీ స్పోర్ట్స్ అరేనా, భజరంగ్ వ్యాయామశాల విస్తరణ, బస్‌స్టాప్‌లు, శ్మశానవాటికల అభివృద్ధి తదితర పనులను మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ,... ఉప్పల్‌లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. స్థానిక ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. 2034 వరకు నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, భవిష్యత్తులో ముంపు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ఆధునిక స్టార్మ్‌వాటర్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఉప్పల్‌లో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ) నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అవి పూర్తయితే మురుగునీటి నిర్వహణ మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పునఃప్రారంభించి వేగవంతం చేసిందన్నారు. మెట్రో ఫేజ్--2 అమలుతో జంట నగరాల ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, మూసీ ప్రక్షాళన, మెట్రో ఫేజ్--2 వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు. మంజూరైన అన్ని అభివృద్ధి పనులను అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో, పూర్తి పారదర్శకతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, కీసర ఆర్డీఓ వెంకటరెడ్డి, ఎంఎంసీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రావు, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్‌బాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 165 అడ్మిషన్లు పూర్తి పూర్తి

## చేసుకున్న బాలికల ఉన్నత పాఠశాల.

కోదాడ, జూలై 30 (మీడియా టుడే)-:

కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి గురువారం నాటికి 165 అడ్మిషన్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బి. సుశీలాబాయి మాట్లాడుతూ, తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు చూపుతున్న విశ్వాసం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు. పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆధునిక బోధనా విధానాలతో విద్యార్థులకు సమగ్ర విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పిస్తున్న తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, తమ కుమార్తెలను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రధానోపాధ్యాయురాలు సుశీలాబాయి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.



## పాస్టర్స్ కు ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ

**డాక్టర్:భరత్ కుమార్ కు పాస్టర్స్ ఘన సన్మానం**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం : ఖమ్మంలో ఉన్న ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్: భరత్ కుమార్ క్రిస్టియన్ పాస్టర్స్ కు మొదటి విడతగా 54 మంది పాస్టర్స్ కు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాస్టర్: ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ... నాకు పాస్టర్స్ అంటే చాలా గౌరవం అని, త్రాగుబోతులను, డ్రగ్స్ కు బానిసలైన వారిని, త్రాగుడుకు బానిసలైన వారిని, విమల్ , గుట్కాలు, అంబర్లు , తంబాకులకు, గంజాయి కి, బానిసలైన వారిని ఒక మంచి ఆత్మీయమైన మార్గంలో నడిపిస్తున్నారని, వాటి ద్వారా విముక్తి కలిగిస్తున్నారని తనలో ఉన్న మంచి ఉద్దేశాన్ని వెల్లడి చేశారు. ఈ రోజున మీకు హెల్త్ కార్డులు పంపిణీ చేయడం నాకు చాలా సంతోషమని అన్నారు. మీరు మీ కుటుంబాలతో చల్లగా ఉండాలని, మా చేతనైన అంతవరకు మీకు సహకారులుగా ఉంటామని అన్నారు. పాస్టర్ ప్రశాంత్ నాకు పరిచయం కావడం మీ అందరికీ కూడా ఆశీర్వాదమన్నారు. ఇప్పటివరకు మా హాస్పిటల్ కి వచ్చే పేదవారికి మంచి మేలు చేసి పంపుతున్నామని, భవిష్యత్తులో కూడా మా ఆలోచన ఇదేనని అన్నారు. ఇంకా కొంతమంది పాస్టర్స్ కు హెల్త్ కార్డులు ఇచ్చే విధానాన్ని ఆలోచన చేస్తామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్ ని పాస్టర్స్ ఘనంగా సన్మానించారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103